# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

శుక్రవారం, మార్చి 22, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## టెట్.. టఫ్

**బీఎడ్, డీఎడ్ వారితో రాసేందుకు సర్వీస్ టీచర్ల ససేమిరా**

**ప్రత్యేక టెట్ నిర్వహించాలంటున్న ఉపాధ్యాయ సంఘాలు**

**సిలబస్ విడుదలతోనే రాజుకున్న రగడ**

**సమగ్ర నోటిఫికేషన్ విడుదలకు తప్పని జాప్యం**

**హైదరాబాద్:** ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసినవారితోనే టెట్ రాసేందుకు సర్వీస్‌లో ఉన్న టీచర్లు ససేమిరా అంటున్నారు. సర్వీస్ టీచర్లకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీంతో టెట్ సమగ్ర నోటిఫికేషన్ విడుదలకు జాప్యం జరుగుతోంది. డీఎస్సీకి ముందే టెట్ నిర్వహించడంపై బీఎడ్, డీఎడ్ అభ్యర్థులు ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. వీరితోనే టెట్ రాయాలన్న నిబంధనను మాత్రం సర్వీస్‌లో ఉన్న టీచర్లు వ్యతిరే కిస్తున్నారు. ఈ పరిస్థితు ల్లో టెట్ నిర్వహణపై గందరగోళం నెలకొంది. సర్వీస్ టీచర్లు టెట్ రాసేందుకు అవసరమైన మార్గదర్శ కాలు ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. ఉపాధ్యాయుల నుంచి అభ్యంత రాలు వ్యక్తం కావడంతో ఈ ప్రక్రియపై విద్యాశాఖ ఆచితూచి

# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టు

**దిల్లీ మద్యం కేసులో ప్రశ్నించి అదుపులోకి తీసుకున్న ఈడీ**


**రక్షణ కల్పించాలన్న అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చిన గంటల్లోనే రంగంలోకి దిగిన దర్యాప్తు సంస్థ**

**ఆందోళనకు దిగిన ఆమ్ ఆద్మీ కార్యకర్తలు**

**దేశ రాజధానిలోని పలు ప్రాంతాల్లో భారీ బందోబస్తు**

**సుప్రీంను ఆశ్రయించిన ఆప్ అగ్రనేత.. నేడు విచారణ!**

**దిల్లీ:** మద్యం విధానంతో ముడిపడిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వేగం పెంచింది. దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను గురువారం రాత్రి ఆయన అధికార నివాసంలో అరెస్టు చేసింది. అంతకుముందు అక్కడ సోదాలు నిర్వహించడంతో పాటు కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించారు. అనంతరం అదుపులోకి తీసుకుని దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయానికి తరలించారు. లోక్‌సభ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో దర్యాప్తు సంస్థ చేపట్టిన ఈ చర్యను ఆప్ నేతలతో పాటు విపక్షాలు తీవ్రంగా ఖండించాయి. కేజ్రీవాల్ ఇంటికి ఈడీ అధికారుల బృందం చేరుకున్నప్పుడు ఒక దశలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఆప్ కార్యకర్తలు, మద్దతుదారులు పెద్ద సంఖ్యలో అక్కడికి తరలివచ్చారు. ఈడీ కార్యాలయానికి వెళ్లే దారులన్నింటినీ దిల్లీ పోలీసులు మూసివేశారు. కీలక పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. నైతిక బాధ్యత వహిస్తూ సీఎం పదవికి కేజ్రీవాల్ రాజీనామా చేయాలని భాజపా డిమాండ్ చేయగా...అరెస్టయినప్పటికీ ఆయనే సీఎంగా కొనసాగుతారని ఆప్ నేత, దిల్లీ మంత్రి ఆతిశీ ప్రకటించారు. అవసరమైతే జైలునుంచే ప్రభుత్వాన్ని నడుపుతారని అన్నారు. దిల్లీ మద్యం కేసులో ఇప్పటివరకు 16 మందిని ఈడీ అరెస్టు చేసింది. ఈ కేసు అభియోగ పత్రాల్లో పలుమార్లు కేజ్రీవాల్ పేరును ప్రస్తావించింది. విచారణకు హాజరుకావాలని ఈడీ 9సార్లు సమన్లు జారీ చేసినప్పటికీ నిరాకరించిన కేజ్రీవాల్...అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని హైకోర్టును ఆశ్రయించారు.



**ఇది రాజకీయ కుట్ర: ఆప్**

**లోక్‌సభ ఎన్నికలకు ముందు కేజ్రీవాల్ అరెస్టు పెద్ద రాజకీయ కుట్రేనని ఆప్ ఎంపీ రాఘవ్ చడ్డా ఆరోపించారు. పంజాబ్ సీఎం మాన్, కాంగ్రెస్, డీఎంకే, సీపీఐ, సీపీఎం, టీఎంసీ, సమాజ్‌వాదీ, ఆర్జేడీ పార్టీలు ఖండించాయి. ఎన్నికల సమయంలో అరెస్టులు రాజకీయాల స్థాయిని దిగజార్చేలా ఉన్నాయని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక, ఎన్సీపీ(ఎస్పీ) అధినేత శరద్‌పవార్ విమర్శించారు. నైతిక బాధ్యత వహిస్తూ సీఎం పదవి నుంచి కేజ్రీవాల్ తప్పుకోవాలని భాజపా అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా డిమాండ్ చేశారు. 'భయపడిన ఓ నియంత ప్రజాస్వామ్యాన్ని చంపేయాలనుకుంటున్నాడు. మీడియా సహా అన్ని సంస్థలను బంధించి, పార్టీలను విచ్ఛిన్నం చేస్తూ, కంపెనీల నుంచి డబ్బు వసూలు చేస్తూ, ప్రధాన ప్రతిపక్ష పార్టీ ఖాతాను స్తంభింపజేస్తూ ప్రవర్తిస్తున్నారు. దీనికి ఇండియా కూటమి తగిన సమాధానం చెబుతుంది' అని రాహుల్ ట్వీట్ చేశారు.**

## కేటీఆర్ ఆగ్రహం



## కవితను కలిసిన తల్లి శోభ

**దిల్లీ:** దిల్లీ మద్యం కేసులో అరెస్టయి ఈడీ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవితను గురువారం సాయంత్రం ఆమె తల్లి శోభ, సోదరుడు కేటీఆర్, రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ సోదరి సౌమ్య కలిశారు. కోర్టు ఇచ్చిన అనుమతి ప్రకారం సాయంత్రం 7 నుంచి 8 గంటలవరకు వారు ఆమెతో మాట్లాడి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరు రోజులుగా ఆమె ఈడీ కస్టడీలో ఉన్నారు. ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఉత్తర్వుల ప్రకారం శనివారం మధ్యాహ్నం ఆమెను ఇక్కడి రౌజ్ అవెన్యూకోర్టు ముందు హాజరుపరచాల్సి ఉంది.

# చేయందుకున్న వారికి చాన్స్..

## ఐదుగురితో కాంగ్రెస్ రెండో జాబితా

**ఐదుగురితో కాంగ్రెస్ రెండో జాబితా**

**మల్లు రవి మినహా నలుగురు కొత్తగా పార్టీలో చేరిన నేతలే**

**దానం, గడ్డం వంశీకృష్ణ, మల్లు రవి, సునీతా మహేందర్‌రెడ్డి, గడ్డం రంజిత్ రెడ్డికి గ్రీన్ సిగ్నల్**

**ఇద్దరు రెడ్డి, ఇద్దరు ఎస్సీ, ఒక బీసీ..**

**మొత్తం 9 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్**



మల్లు రవి (నాగర్ కర్నూల్) | గడ్డం రంజిత్‌రెడ్డి (చేవెళ్ల) | సునీతా మహేందర్‌రెడ్డి (మల్కాజిగిరి) | దానం నాగేందర్ (సికింద్రాబాద్) | గడ్డం వంశీకృష్ణ (పెద్దపల్లి)

**హైదరాబాద్/ న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి పోటీ చేసే మరో ఐదుగురు అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. పెద్దపల్లి నుంచి గడ్డం వంశీకృష్ణ, మల్కాజిగిరి నుంచి సునీతా మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవెళ్ల నుంచి గడ్డం రంజిత్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ నుంచి మల్లు రవి బరిలో ఉంటారని తెలిపింది. మంగళవారం ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) భేటీలో ఆమోదించిన జాబితాను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గురువారం రాత్రి విడుదల చేశారు. తాజాగా ప్రకటించిన ఐదుగురిలో మల్లు రవి మినహా మిగతా నలుగురు కొత్తగా కాంగ్రెస్‌లో చేరినవారే కావడం గమనార్హం. బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఇంకా ఆ పార్టీకి రాజీనామా కూడా చేయలేదు. గడ్డం వంశీకృష్ణ తండ్రి గడ్డం వివేకానంద బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఉండి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, సునీతా మహేందర్ రెడ్డి కూడా ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. రెండో జాబితాలో ఇద్దరు రెడ్డి సామాజిక వర్గం నేతలకు, ఒక బీసీకి, ఇద్దరు ఎస్సీలకు అవకాశం కల్పించింది. తొలి జాబితాతో కలిపి మొత్తం నలుగురు రెడ్డి, ఇద్దరు బీసీ, ఒక ఎస్టీ, ఇద్దరు ఎస్సీ నేతలకు కాంగ్రెస్ చాన్స్ ఇచ్చినట్టయింది.

**తొలి జాబితాలో నలుగురి ప్రకటన**

కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, హైదరాబాద్ స్థానాలపై ఏకాభిప్రాయం ఉన్నప్పటికీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ)లో చర్చ జరగలేదు. ఇక భువనగిరి, ఖమ్మం, మెదక్ స్థానాల విషయంలో ఇంకా ఏకాభిప్రాయం రాలేదు. మరోవైపు ఆదిలాబాద్ ఖరారైందనుకున్నా, చివరకు అక్కడ అభ్యర్థిని మార్చాలని భావించారు. దీంతో ఆయా స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన మరో సీఈసీ భేటీకి వాయిదా పడింది. దీంతో ఈ నెల 25 (హోలీ) తర్వాతే వీటిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద ఇప్పటివరకు 9 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, మరో 8 సీట్లు పెండింగ్‌లో ఉన్నాయి. తొలి జాబితాలో నలుగురు అభ్యర్థులు.. వంశీచంద్ రెడ్డి (మహబూబ్‌నగర్), బలరాం నాయక్ (మహబూబాబాద్), రఘువీర్ రెడ్డి (నల్లగొండ), సురేష్ షెట్కార్ (జహీరాబాద్) పేర్లను ప్రకటించిన సంగతి తెలిసిందే.

**ఖమ్మంపై మున్షీ భేటీ**

గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న ఖమ్మం టికెట్‌కు డిమాండ్ కూడా ఎక్కువగానే ఉంది. ఇక్కడి నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబ సభ్యులు ఈ టికెట్‌ను ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గురువారం ఆ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (మధిర), మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి (పాలేరు), తుమ్మల నాగేశ్వరరావు (ఖమ్మం), మట్టా రాగమయి (సత్తుపల్లి), రాందాస్‌నాయక్ (వైరా), జారె ఆదినారాయణ (అశ్వారావుపేట) భేటీలో పాల్గొన్నారు. వీరితో ఉమ్మడిగా, విడివిడిగా సమావేశమైన మున్షీ ఖమ్మం నుంచి ఎవరు పోటీ చేస్తే బాగుంటుందన్న దానిపై అభిప్రాయాలు తీసుకున్నారు.

**కాంగ్రెస్‌లో చేరిన టీచర్ ఆత్రం సుగుణ**

ఆదిలాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో

## ఎన్నికల సంఘం నిఘా



## రూ.లక్షకు మించి విత్‌డ్రా చేసినా.. డిపాజిట్ చేసినా ఆరా

**బ్యాంకు లావాదేవీలపై నిఘా పెట్టండి**

**రాష్ట్రాలకు లేఖ రాసిన కేంద్ర ఎన్నికల సంఘం**

**హైదరాబాద్:** బ్యాంకుల నుంచి రూ.లక్ష అంతకు మించి చేపట్టిన లావాదేవీలపై నిఘా పెట్టాలని రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. బ్యాంకు ఖాతాల నుంచి విత్‌డ్రా, డిపాజిట్ చేసినా అందుకు సంబంధించిన వివరాలను ఆరా తీయాలని ఆదేశించింది. ఎన్నికలపై డబ్బు ప్రభావాన్ని కట్టడి చేసేందుకు అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా లోక్‌సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఈ మేరకు లేఖ రాసింది. "రూ.లక్ష అంతకు మించి నిర్వహించే లావాదేవీల వివరాలను అన్ని బ్యాంకుల నుంచి జిల్లా ఎన్నికల అధికారులు తెప్పించుకోవాలి. వాటిని విశ్లేషించే బాధ్యతను సంబంధిత సిబ్బందికి అప్పగించాలి. ఎన్నికల సమయంలో ఒకే బ్యాంకు బ్రాంచి నుంచి వేర్వేరు ఖాతాలకు సొమ్మును బదిలీ చేస్తున్న దాఖలాలపై ఫిర్యాదులు వస్తున్నాయి.

## నేను ఎవరితోనూ టచ్‌లోకి వెళ్లలేదు



**లోక్‌సభ ఎన్నికల తర్వాత నేను సీఎం అన్నది ఊహాజనితమే: పొంగులేటి**

**సీఎం వెంట ఉన్నంత మాత్రాన నంబర్ 2 ఎలా అవుతానని ప్రశ్న**

**ఐదేళ్లూ కాంగ్రెస్ ప్రభుత్వమే వెల్లడి**

## దొంగలొస్తే.. దొరకబుచ్చుకుని..

**మారణాయుధాలతో వచ్చిన దుండగులను ధైర్యంగా ఎదుర్కొన్న తల్లీకూతుళ్లు**

**ఘటనా స్థలంలో ఒకరిని.. కాజీపేటలో మరొకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**సనత్‌నగర్ (హైదరాబాద్):** ఇద్దరు దుండగులు ఓ ఇంట్లోకి చొరబడ్డారు. తపంచా (నాటు తుపాకీ), కత్తి చూపించి తల్లీకూతుళ్లను బెదిరించి, దోపిడీకి ప్రయత్నించారు. కానీ వారు దుండగులను ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఒకరిని గదిలో బంధించారు. మరొకరిని పట్టుకునేందుకు ప్రయత్నించినా, పరారయ్యాడు. ఈ ఘటన సీసీ కెమెరాల్లో రికార్డయింది. హైదరాబాద్‌లోని బేగంపేట పైగాకాలనీలో గురువారం మధ్యాహ్నం ఈ ఘటన జరిగింది. పోలీసులు, బాధితులు చెప్పిన వివరాల మేరకు..

**మాస్క్, హెల్మెట్ పెట్టుకుని..:** బేగంపేట పైగాకాలనీకి చెందిన నవరతన్ జైన్, అమిత్ మహోత్ (46) భార్యాభర్తలు. వారికి ఒక మైనర్ కుమార్తె ఉంది. గురువారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నవరతన్ ఇంట్లో లేని సమయంలో.. ఇద్దరు దుండగులు ఆ ఇంట్లోకి చొరబడ్డారు. ముఖాలు కనిపించకుండా ఒకరు మాస్క్, మరొకరు హెల్మెట్ పెట్టుకున్నారు. తమ వెంట తెచ్చుకున్న తపంచా (నాటు తుపాకీ), కత్తి చూపించి.. ఇంట్లోని నగలు, నగదును తీసుకురావాలని, లేకుంటే చంపేస్తామని బెదిరించారు. అమిత అరుపులతో ఇంట్లోనే ఉన్న ఆమె మైనర్ కుమార్తె ధైర్యంగా ముందుకొచ్చింది. తల్లీకూతురు కలిసి దుండగులతో పెనుగులాడారు. ఈ క్రమంలో వారి నుంచి నాటు తుపాకీని అమిత లాగేసుకుంది. అప్పటికే తల్లీకూతురు కలసి ఒకరిని లోపల బంధించారు. మరొకరు పారిపోతుండగా.. వెంటపడి పట్టుకునేందుకు ప్రయత్నించారు. కానీ ఆ వ్యక్తి వారిని నెట్టేసి పరారయ్యాడు. లోపల బంధించిన రెండో వ్యక్తి కూడా బయటపడి కత్తితో బెదిరిస్తూ, పారిపోయే యత్నం చేశాడు. అప్పటికే అక్కడికి చేరుకున్న స్థానికులు అతడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

**గతంలో పనిచేసిన వ్యక్తే..:** ఆ ఇంట్లో గతంలో క్లీనింగ్ పనులు చేసిన ప్రేమ్‌చంద్, అతడి స్నేహితుడు సుశీల్‌కుమార్ కలసి ఈ దోపిడీ యత్నానికి పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. వీరిలో ప్రేమ్‌చంద్‌ను స్థానికులు పట్టుకోగా.. పరారైన సుశీల్‌కుమార్‌ను పోలీసులు కాజీపేటలో అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. వారి నుంచి రెండు కత్తులు, తపంచా (నాటు తుపాకీ)లను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

## సీఆర్పీఎఫ్ భద్రత



## 'రజాకార్' నిర్మాతకు సీఆర్పీఎఫ్ భద్రత

**హైదరాబాద్:** రజాకార్ సినిమా నిర్మాత గూడూరు నారాయణరెడ్డికి సీఆర్పీఎఫ్ భద్రత కల్పిస్తూ కేంద్ర హోంశాఖ గురువారం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ముగ్గురు కమాండోలను కేటాయించింది. తెలంగాణ విముక్తి పోరాటం నేపథ్యంలో సాగే 'రజాకార్' చిత్రాన్ని ఆయన నిర్మించారు. అయితే గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఆయనకు బెదిరింపు ఫోన్‌కాల్స్ వచ్చాయి. తనకు ముప్పు ఉందంటూ నారాయణరెడ్డి కేంద్ర హోంశాఖకు ఫిర్యాదు చేయగా ముగ్గురు కమాండోలను కేటాయిస్తూ ఉత్తర్వులిచ్చింది.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, మార్చి 22, 2024

## చేయందుకున్నవారికిచాన్స్..

(మొదటి పేజీ తరువాయి)

ఉంటారని భావిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు ఆత్రం సుగుణ గురువారం కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్కల సమక్షంలో ఆమె పార్టీ కండువా కప్పుకున్నారు. సుగుణ బుధవారమే తన ఉద్యోగానికి సుగుణ రాజీనామా చేసిన నేపథ్యంలో ఆమె అభ్యర్థిత్వం ఖరారైనట్టేనని అంటున్నారు. అయితే రిమ్స్‌లో వైద్యురాలిగా ఉన్న సుమలత కూడా ఇటీవల సీఎంను కలిశారు. ఆమె కూడా ఉద్యోగానికి రాజీనామా చేయాలని భావించారు. ఆమె పేరు ఖరారైందనే వార్తలు వెలువడ్డాయి. కానీ తాజాగా ఆత్రం సుగుణ పేరు తెరపైకి వచ్చింది.

**రెండు మాలలకా?:** మూడు ఎస్సీ రిజర్వుడు స్థానాల్లో రెండు మాలలకు ఇవ్వడంపై కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నాగర్‌కర్నూల్ (మల్లు రవి), పెద్దపల్లి (గడ్డం వంశీ) రెండు స్థానాలను మాలలకే ఎలా ఇస్తారని మాదిగ సామాజిక వర్గం నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే మెదక్ స్థానానికి మంత్రి దామోదర రాజనర్సింహ కుమార్తె త్రిష పేరును పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. ఇక్కడ నీలం మధు ముదిరాజ్‌కు ఖరారు కాని పక్షంలో త్రిష పేరు ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక నిజామాబాద్‌లో జీవన్‌రెడ్డి, కరీంనగర్‌లో ప్రవీణ్‌రెడ్డి, హైదరాబాద్‌లో షెహనాజ్ తబుస్సమ్, ఖమ్మంలో పొంగులేటి ప్రసాదరెడ్డిల పేర్లు వినిపిస్తున్నాయి. భువనగిరికి చామల కిరణ్ లేదా కోమటిరెడ్డి లక్ష్మిలలో ఒకరు ఖరారయ్యే అవకాశాలున్నాయి.

# నేను ఎవరితోనూ టచ్‌లోకి వెళ్లలేదు

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల తర్వాత తాను సీఎం అవుతానంటూ జరుగుతున్న ప్రచారం ఊహాజనితమేనని రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం కావాలని తానేమీ కోరుకోవడం లేదన్నారు. తాను బీజేపీతో టచ్‌లోకి వెళ్లినట్టు జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను ప్రధాన మంత్రిని కలిసినంత మాత్రాన పొల్యూట్ అయినట్టు కాదన్నారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లూ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందని చెప్పారు. గురువారం మంత్రి పొంగులేటి హైదరాబాద్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పొంగులేటి సీఎం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని మీడియా ప్రస్తావించగా.. అంతా అవాస్తవన్నారు. "పళ్లున్న చెట్టుకే రాళ్లదెబ్బలు పడతాయి. నా వద్ద పళ్లు ఉన్నాయి. అందుకే ఈ ప్రచారం జరుగుతోంది. నేను సీఎం వెంట ఉన్నంత మాత్రాన కేబినెట్‌లో నంబర్ 2



ఎలా అవుతాను. సీఎం కావాలని నేను అనుకున్నా పార్టీ అధిష్టానం అన్నిరకాల అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది కదా.."అని పేర్కొన్నారు.

**ఎవరి ఫోన్లనూ ట్యాప్ చేయబోం..:** గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎవరి ఫోన్లనూ ట్యాపింగ్ చేయదని భరోసా ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 14 సీట్లు సాధిస్తుందన్నారు. బీఆర్ఎస్ ఒకట్రెండు సీట్లు గెలిస్తే గొప్పేనన్నారు. కాంగ్రెస్‌లోకి ఎవరినీ ఆహ్వానించలేదని, వారంతట వారే వస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్‌పై కేసులతో కక్షసాధింపు అన్న ఆరోపణలు సరికాదని.. గత ప్రభుత్వ అధికార దుర్వినియోగంపై చర్యలు తీసుకోకుండా ఎలా ఉంటామని ప్రశ్నించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పడేనాటికే వానాకాలం ముగిసిందని.. కానీ జలాశయాల్లో నీళ్లు లేకపోవడం, పంటలు ఎండిపోవడం విషయంలో తమ ప్రభుత్వంపై రాళ్లు వేస్తున్నారని మండిపడ్డారు. జీతాల చెల్లింపులో కొంత ఆలస్యం వాస్తవమేనని, దానిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## పకడ్బందీగా ఎన్నికల నియమావళి అమలు

### ప్రధాన శాఖల్లో ప్రత్యేక కంట్రోల్‌రూంలు

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళి అమలుపై సచివాలయంలో గురువారం ఆమె ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఎన్నికల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలుపై అన్ని ప్రధాన శాఖల్లో ప్రత్యేక కంట్రోల్‌రూంలను ఏర్పాటు చేయాలి. మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి తెలంగాణలోకి ప్రవేశించే సరిహద్దుల వద్ద ప్రత్యేక చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి.. పటిష్ఠ నిఘా ఉంచాలి. రాష్ట్రంలో ఇప్పటికే వివిధ శాఖలు చెక్‌పోస్టులను ఏర్పాటుచేశాయి. వాటిలో 444 పోలీస్ శాఖవి, 9 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు ఉన్నాయి. పోలీస్‌శాఖ పెద్దమొత్తంలో నగదు, లైసెన్స్ లేని ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మద్యం, బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. రవాణాశాఖ ద్వారా 15 చెక్‌పోస్టులు, 52 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, వాణిజ్యపన్నుల శాఖ ద్వారా 16 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి, 31 కీలక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ చెక్‌పోస్టులు 24 గంటలూ పనిచేయాలి. ఆబ్కారీ శాఖ ఏర్పాటు చేసిన 21 అంతర్రాష్ట్ర, 6 మొబైల్ చెక్‌పోస్టుల ద్వారా అక్రమ మద్యం తయారీకి అవకాశం ఉన్న 8 జిల్లాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలి. మద్యం అక్రమ రవాణాకు అవకాశమున్న 5 రైలుమార్గాల్లోనూ నిఘాను విస్తృతం చేయాలి. రాష్ట్రంలోని అన్ని డిస్టిలరీల్లో సీసీ కెమేరాలను ఏర్పాటు చేసి మద్యం సరఫరాను పర్యవేక్షించాలి. పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి కూడా మద్యం రవాణాను పర్యవేక్షించాలి" అని సీఎస్ శాంతికుమారి స్పష్టం చేశారు. సమావేశంలో డీజీపీ రవిగుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్‌శర్మ, పీసీసీఎఫ్ ఆర్.ఎం.దోబ్రియాల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, అడిషనల్ డీజీ ఎస్కే జైన్, రవాణాశాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, వాణిజ్యపన్నుల శాఖ కమిషనర్ టీకే శ్రీదేవి, ఆబ్కారీశాఖ కమిషనర్ శ్రీధర్, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలోనే ఉంటే మంచి భవిష్యత్తు: కేసీఆర్

**లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చ**

**స్థానిక నేతలతో ఫోన్‌లో మాట్లాడుతూ దిశా నిర్దేశం**

**హోలీ తర్వాత మిగతా 6 స్థానాలకు అభ్యర్థుల ఖరారు**

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో పార్టీ నేతలతో వరుస భేటీలు జరుపుతున్నారు. స్థానిక రాజకీయ పరిస్థితులు, క్షేత్ర స్థాయిలో ప్రజల స్పందన, ప్రభుత్వ వ్యతిరేకత, అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పనితీరు వంటి అంశాలపై ఆరా తీస్తున్నారు. పలువురు నేతలు పార్టీని వీడటం ఈ భేటీల్లో ప్రస్తావనకు వస్తుండగా, పార్టీని అంటిపెట్టుకుని ఉండే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అధినేత భరోసా ఇస్తున్నారు.



**జిల్లాల వారీగా భేటీలు:** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఇప్పటివరకు 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, మరో ఆరు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పార్టీ టికెట్ ఆశిస్తున్న నేతలతో పాటు జిల్లాల వారీగా మాజీ ఎమ్మెల్యేలు, ఇతర కీలక నేతలు కేసీఆర్‌ను కలుస్తున్నారు. మరో మూడు నాలుగు రోజుల్లో మిగతా ఆరు స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఖరారు చేస్తామని కేసీఆర్ చెబుతున్నారు. మెదక్, భువనగిరి, నల్లగొండ, సికింద్రాబాద్ స్థానాల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసే అభ్యర్థుల విషయంలో స్పష్టత వచ్చిన తర్వాతే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించాలని ఆయన భావిస్తున్నారు. నాగర్‌కర్నూలు నుంచి ఇటీవలే పార్టీలో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పేరు ఖరారు కాగా హైదరాబాద్ నుంచి కూడా బలమైన అభ్యర్థి బరిలోకి దిగుతారని బీఆర్ఎస్ వర్గాలు అంటున్నాయి. మెదక్ నుంచి వంటేరు ప్రతాప్‌రెడ్డి, నల్లగొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డి పేర్లు దాదాపు ఖరారయ్యాయి. భువనగిరి నుంచి బూడిద భిక్షమయ్య గౌడ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, పైళ్ల శేఖర్‌రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డిల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. సికింద్రాబాద్ నుంచి ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పేరు తెరమీదకు రాగా, దాసోజు శ్రవణ్ పేరు కూడా వినిపిస్తోంది. సోమవారం హోలీ పండుగ తర్వాత బీఆర్ఎస్ తుది జాబితా వెలువడే అవకాశముంది.

**మంచి ఫలితాలు ఖాయం!**


మాజీ ఎమ్మెల్యేలు పార్టీని వీడిన చోట ప్రత్యామ్నాయంపై దృష్టి పెట్టి కేసీఆర్ దిశా నిర్దేశం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సిర్పూరులో ఎమ్మెల్సీ దండె విఠల్, ముధోల్‌లో వేణుగోపాలచారి, హుజూర్‌నగర్‌లో మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తదితరులు ఎన్నికల సన్నాహాలను సమన్వయం చేస్తున్నారు. కింది స్థాయిలో స్థానికంగా చురుగ్గా ఉన్న కేడర్‌కు బాధ్యతలు అప్పగించాలని కేసీఆర్ ఆదేశించారు. మరోవైపు జిల్లాల వారీగా ఫోన్ల ద్వారా కూడా కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. వివిధ సర్వే ఏజెన్సీల నుంచి అందుతున్న నివేదికల ఆధారంగా పలు సూచనలు చేస్తున్నట్లు సమాచారం. కాగా ప్రభుత్వ వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ మంచి ఫలితాలు సాధిస్తుందనే ధీమా కేసీఆర్ వ్యక్తం చేస్తున్నట్లు ఆయనను కలిసిన నేతలు చెప్తున్నారు.

**మెదక్‌లో హరీశ్ పోటీ చేస్తారనే ప్రచారం**

మాజీ మంత్రి హరీశ్‌రావు మెదక్ లోకక్భ బరిలో ఉంటారని సామాజిక మాధ్యమాల్లో గురువారం విస్తృత ప్రచారం జరిగింది. అయితే ఇది పూర్తిగా తప్పుడు సమాచారం అని, అలాంటి చర్చ పార్టీలో జరగడం లేదని హరీశ్ స్పష్టత ఇచ్చారు. మెదక్ ఎంపీ అభ్యర్థి ఎవరనే అంశంపై పార్టీ అధినేత కేసీఆర్ రెండు మూడు రోజుల్లో పూర్తి స్పష్టత ఇస్తారంటూ ఒక ప్రకటన విడుదల చేశారు.

**కేసీఆర్‌తో సుదీర్ఘ భేటీ**

ఎమ్మెల్సీ కవిత అరెస్టు నేపథ్యంలో ఈ నెల 16న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, హరీశ్‌రావు ఢిల్లీకి వెళ్లిన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి ఢిల్లీ నుంచి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్న హరీశ్ గురువారం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌తో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. కవిత విచారణ సహా ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలను వివరించడంతో పాటు లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కూడా చర్చించినట్లు తెలిసింది. ఢిల్లీలోనే ఉన్న కేటీఆర్ శనివారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చే అవకాశముంది.



## టెట్.. టఫ్

(మొదటి పేజీ తరువాయి)

అడుగేస్తోంది. ఇప్పటి వరకూ టెట్ సిలబస్‌ను మాత్రమే ప్రకటించింది. సమగ్ర నోటిఫికేషన్‌ను విడుదల చేయలేదు. టెట్ దరఖాస్తులను ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 10 వరకూ స్వీకరించాల్సి ఉంది. మే 20 నుంచి జూన్ 3 వరకూ టెట్ నిర్వహించాల్సి ఉంటుంది.

**నిబంధనల్లో మార్పు తప్పదా?**

టెట్ మార్గదర్శకాలు వెలువడితే తప్ప దరఖాస్తుల స్వీకరణ సాధ్యం కాదు. సమగ్ర నోటిఫికేషన్‌లో ఫీజు, పరీక్ష విధానం, రిజర్వేషన్లు ఇతర అంశాలన్నీ పేర్కొంటారు. దీనికి ముందు సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులూ కొత్తవారితో కలిసి టెట్ రాసేందు కు వీలుగా జీఓ వెలువడాలి. ఈ అంశాన్ని మార్గదర్శకాల్లో చేర్చాలి. అయితే, ప్రారంభంలోనే ఉపాధ్యాయ సంఘాలు టెట్‌పై అభ్యంతరాలు లేవనెత్తు తున్నాయి. సిలబస్ విడుదలైన వెంటనే అధికారులను ఉపాధ్యాయ సంఘాలు కలిసి అభ్యంతరాలు తెలియజేశాయి. ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఏదో ఒక సబ్జెక్టులో మాత్రమే నిష్ణాతుడై ఉంటారని, అన్ని సబ్జెక్టులతో కూడిన టెట్ రాయ దం అసాధ్యమంటున్నారు. భాషా పండితులకు వా రు చెప్పే లాంగ్వేజీలపై తప్ప మరే ఇతర సబ్జెక్టులపై పట్టు ఉండదని చెబుతున్నారు. ఇటీవల కాలంలో బీఎడ్, డీఎడ్ అభ్యర్థులు తేలికగా టెట్ రాసే వీలుందని, కొన్నేళ్ల క్రితం ఈ కోర్సులు చేసిన టీచ ర్లు ఎలా రాస్తారనే వాదన లేవనెత్తుతున్నారు. దీనిపై ప్రభుత్వం కూడా అధికారుల నుంచి వివరణ కోరింది. ఈ కారణంగానే టెట్ సమగ్ర నోటిఫికేషన్ విడుదలలో జాప్యం అవుతోందని విద్యాశాఖవర్గాలు అంటున్నాయి. టీచర్లను బలవంతంగా టెట్ రాసే జాబితాలో చేరిస్తే న్యాయ పోరాటానికి కొన్ని సంఘాలు సిద్ధమవుతున్నాయి. ఇదే జరిగితే టెట్ నిర్వహణకు బ్రేక్ పడుతుందన్న ఆందోళనలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా టెట్ అర్హత లేని ఉపాధ్యాయులు 80వేల మంది వరకూ ఉన్నారు. స్పెషల్ గ్రేడ్ ఉపాధ్యాయుల నుంచి సెకండరీ గ్రేడ్, ఎస్ఏల నుంచి హెచ్ఎంలకు పదోన్నతులు పొందాలంటే టెట్ అర్హత తప్పనిసరని కోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో టెట్ రాయాల్సిన అవసరం ఏర్పడింది. టెట్ తర్వాతే పదోన్నతులు చేపడతారు. పదోన్నతులు కల్పిస్తేనే ఖాళీల సంఖ్య స్పష్టంగా తెలుస్తుంది.

**ప్రత్యేక టెట్ పెట్టి తీరాలి**

ప్రత్యేక టెట్ పెట్టకపోతే సర్వీస్‌లో ఉన్న టీచర్లకు అన్యాయం జరుగుతుంది. కొన్నేళ్లుగా టెట్ ఫలితాలు అతి తక్కువగా ఉంటున్నాయి. ఎప్పుడో బీఈడీ, టీటీసీ చేసిన టీచర్లు ఇప్పుడు టెట్ రాస్తే పాసయ్యే అవకాశం తక్కువ. కాబట్టి ప్రత్యేక సిలబస్‌తో టీచర్లకు టెట్ పెట్టాలి.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### ఓటమిని జీర్ణించుకోలేకే భారాస ఎదురుదాడి: మంత్రి జూపల్లి




**నిజామాబాద్:** పంటనష్టం వాటిల్లిన రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని.. ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆదుకుంటుందని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు భరోసా ఇచ్చారు. అకాల వర్షాలు, వడగళ్ల వానతో పంటలు దెబ్బతిన్న కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో ఆయన గురువారం పర్యటించారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. పంటనష్టంపై క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశాలిచ్చారన్నారు. ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం కూడా ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఎవరూ అధైర్యపడొద్దని, నిరాశా నిస్పృహలకు లోనుకావద్దన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేకే ప్రభుత్వంపై భారాస ఎదురుదాడి చేస్తోందని.. ఇది 'దొంగే.. దొంగా దొంగా' అని అన్నట్లు ఉందని విమర్శించారు. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి.. రాష్ట్ర ఆర్థికస్థితిని అధ్వానంగా తయారు చేశారని, రూ.వేల కోట్లు వడ్డీలే కట్టాల్సిన పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ కేవలం మూడు నెలల్లోనే ఇచ్చిన హామీల్లో కొన్నింటిని అమలు చేశామని.. అయినా ఏంచేయడం లేదని భారాస నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. గతంలో విపత్తులు సంభవించినప్పుడు రైతులను ఆదుకోని భారాస తమను ప్రశ్నిస్తోందన్నారు. పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని, రైతు భరోసా కింద 69.86 లక్షల రైతు ఖాతాలకు గాను 58.66 లక్షల ఖాతాల్లో రూ.4,295 కోట్లు వేశామన్నారు. "అహంకారం, నియంతృత్వం, అవినీతి కారణంగానే భారాసను ప్రజలు ఓడించారు. వారు ఎంత గీపెట్టినా ఆ పార్టీ ఖాళీ కావడం ఖాయం. ఇప్పటికే వలసలు మొదలయ్యాయి.. రానున్న రోజుల్లో భారాస మూతపడుతుంది. మేము ఎవరినీ ఆహ్వానించడం లేదు. ప్రభుత్వాన్ని కూలుస్తామని చెబుతున్న మాటలు నచ్చకే ఎమ్మెల్యేలు మాకు మద్దతు ఇచ్చేందుకు వస్తున్నారు" అని మంత్రి పేర్కొన్నారు. ఆయన వెంట ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఉన్నారు.

## ఇందిరమ్మరాజ్యంలో ఎమర్జెన్సీ పాలన

**బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్**

**చిత్రపురిలో కుంభకోణంపై విచారణ జరిపించాలి**



**హైదరాబాద్:** ఇందిరమ్మరాజ్యం తెస్తామంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ పాలనను గుర్తుకు తెస్తోందని బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం కన్వీనర్ మన్నె క్రిషాంక్ విమర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తలే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు దాడులు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్లు సతీశ్‌రెడ్డి, జగన్ మోహన్‌రావు, దినేశ్ చౌదరితో కలిసి గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ ఫిర్యాదు మేరకు మాదాపూర్ పోలీసులు తనపై కేసు నమోదు చేశారన్నారు.

# అజ్ఞాతంలోకి ప్రభాకర్‌రావు!

**ప్రస్తుతం అమెరికాలో ఉన్నట్లు పోలీసుల అనుమానం**

**మాజీ డీఎస్పీ కస్టడీ ముగిసిన తర్వాత**

**హైకోర్టును ఆశ్రయించే అవకాశం**

**2018 నుంచే మొదలైన అక్రమ ట్యాపింగ్ దందా**

**ఇజ్రాయెల్ నుంచి అత్యాధునిక ఉపకరణాలు ఖరీదు**

**హైదరాబాద్:** అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కర్త, కర్మ, క్రియగా వ్యవ హరించిన స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు అజ్ఞాతంలోకి వెళ్లినట్టుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈయన ప్రస్తుతం అమెరికాలో ఉన్నట్లు భావి స్తున్నారు. ప్రణీత్ రావు కేసును అక్కడి నుంచే నిశితంగా గమని స్తున్న ప్రభాకర్ రావు.. అతని పోలీసు కస్టడీ ముగిసిన తర్వాత హైకో ర్టును ఆశ్రయించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోపక్క సిట్ అధికారులు ప్రణీత్ రావును ఐదో రోజైన గురువారమూ బంజారా హిల్స్ ఠాణాలో ప్రశ్నించారు. తాజాగా వెలుగులోకి వచ్చిన వివరాల ఆధారంగా మరో నలుగురు పోలీసులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. వీళ్లు గతంలో 'ప్రభాకర్‌రావు సైన్యం'లో కీలక సభ్యులని సమాచారం.

**హోదా ఏదైనా బాధ్యత మాత్రం చీఫే:** రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొన్నాళ్లు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) డీసీపీగా పని చేసిన ప్రభాకర్‌రావును ప్రభుత్వం ఏరి కోరి ఎస్ఐబీకి డీఐ జీని చేసింది. ఐజీగా పదోన్నతి పొం దినా అక్కడే కొనసాగారు. చివరకు 2020లో పదవీ విరమణ చేసిన ప్రభాకర్‌రావును నాటి ప్రభుత్వం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా నియమించింది. హోదా ఏదైనా ఎస్ఐబీ చీఫ్‌గానే కొనసాగారు. ఇలా ఏళ్లుగా అక్కడ పాతుకుపోయిన ప్రభాకర్ రావు తనకంటూ ఓ సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

**గత ఎన్నికల నేపథ్యంలోనే అడ్డదారి:** ఎస్ఐబీలో 2017 వరకు లీగల్ ఇంటర్‌సెప్షన్ (ఎల్ఐ)గా పిలిచే అధికారిక ట్యాపింగ్ మాత్రమే జరిగింది. అయితే ఆ తర్వాత ఎన్నికలు సమీపిస్తుండటం, ప్రతిపక్ష పార్టీలు పుంజుకోవడం గమనించిన ప్రభాకర్‌రావు, అప్పటి కొందరు కీలక రాజకీయ నాయకులు.. అక్రమ ట్యాపింగ్‌పై దృష్టి పెట్టారు. అయితే ప్రతిపక్ష నేతలు తరచుగా వేర్వేరు నంబర్లతో సంప్రదింపులు జరుపుతుండటంతో ప్రభాకర్‌రావు బృందం రష్యా, ఇజ్రాయెల్‌లో పర్యటించి వచ్చింది. ఆయా దేశాల్లో అందుబాటులో ఉన్న ఆధునిక ట్యా పింగ్, ఇతర నిఘా పరికరాలను పరిశీలించి వచ్చింది. ఏవేవి ఖరీదు చేయాలో చెప్పాల్సిందిగా పేర్కొంటూ కొందరు పెద్దలకు నివేదిక సమర్పించింది.

**కొనుగోలులో కీలక పాత్ర పోషించిన రవి పాల్:** టెక్నికల్ అనుభవం ఉన్న రవి పాల్ అనే నిపుణుడు గతంలో ఇంటెలిజెన్స్ విభాగానికి కన్సల్టెంట్, అడ్వైజర్‌గా పని చేశారు.



ప్రభాకర్‌రావుతో పాటు కొందరు కీలక అధికారులతో సన్నిహితంగా మెలిగారు. రవి పాల్ సూచనల మేరకు ప్రభాకర్‌రావు ఇజ్రాయెల్ నుంచి సూట్‌కేస్‌లో ఇమిడిపోయి ఉండే అక్రమ ట్యాపింగ్ పరికరం ఖరీదు చేశారు. దీన్ని ప్రణీత్‌రావు టీమ్ ఓ వాహనంలో పెట్టుకుని టార్గెట్ చేసిన వ్యక్తి ఇల్లు, కార్యాలయం సమీపంలో మాటు వేసేది. ఈ పరికరానికి 300 మీటర్ల పరిధిలో ఉన్న ప్రతి ఫోన్ ద్వారా జరిగే కమ్యూనికేషన్ తెలుసుకునే సామర్థ్యం ఉంది.

**'ఆదిలాబాద్'కోసం వినియోగించారు:** 2018లో ఆదిలాబాద్‌లో రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతారణం నెలకొన్న సమయంలోనూ ఎస్ఐబీ అధికారులు ఈ బ్రీఫ్‌కేస్ ఉపకరణాన్ని వినియోగించారు. రెండు వర్గాలకు చెందిన కీలక నేతలు ఇద్దరిని పట్టుకోగలిగారు. ఈ వ్యవహారాల్లో ప్రణీత్ రావుకు కుడిభుజంగా వ్యవహరించిన ఆరుగురు అధికారులను సిట్ గుర్తించింది. వీరిలో ఇద్దరి నుంచి ఇప్పటికే వాంగ్మూలాలు నమోదు చేయగా.. మరో నలుగురికి విచారణకు హాజరుకావాలని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేసింది.

# నేను సీఎంగా ఎన్నికయ్యానంటే..
# మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదమే

## మల్కాజిగిరి పార్లమెంట్‌లో మనదే విజయం..

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- నేను సీఎంగా ఇప్పుడు ఇక్కడ మాట్లాడగలుగుతున్నానంటే,ఆ గొప్పతనం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులదేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు భుజాలపై మోసి గెలిపించి నన్ను ఢిల్లీకి పంపించారని గుర్తు చేశారు. గురువారం మల్కాజిగిరి పార్లమెంటు ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. ఈ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. మల్కాజిగిరి లోక్ సభ పరిధిలో

2,964 బూత్ లలో ప్రతీ బూత్ లో ఒక సైనికుడిలా కార్యకర్తలు పనిచేశారని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్ స్థానం మల్కాజిగిరి పార్లమెంటు తెలిపారు. నాటి మల్కాజిగిరి గెలుపు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందన్నారు. కేసీఆర్ పతనం 2019 మల్కాజిగిరి పార్లమెంట్ నుంచే మొదలైందన్నారు.వందరోజులు పూర్తిగా పాలనపైనే దృష్టి పెట్టామన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10లక్షలకు పెంపు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేసుకుంటున్నామన్నారు.

మూడు నెలల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానిదని,మల్కాజిగిరి అభివృద్ధి కోసం కేంద్రంతో సఖ్యతగా ఉండి స్కైవేల నిర్మాణానికి శంఖుస్థాపన చేసునుకున్నామన్నారు.మెట్రో, ఎంఎంటీఎస్ రావాలన్నా.. జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్య తీరాలన్నా.. కాంగ్రెస్ ను గెలిపించుకోవాలి.తెలంగాణ రాష్ట్రమంతా తుఫాను వచ్చినట్లు గెలిచినా మల్కాజిగిరి పార్లమెంట్ లో ఫలితాలు ఆశించిన స్థాయిలో రాలేదు.ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం 4 స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేదని,అందుకే మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నారు.

అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది.మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మనకు అవకాశం వచ్చింది..పార్లమెంట్ తో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలి.హెలీ పండగలోగా అధిష్టానం అభ్యర్థులను ప్రకటిస్తుంది. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది. మనకు బలమైన నాయకత్వం ఉంది.. సమన్వయంతో ముందుకెళ్ళాల్సిన అవసరం ఉంది. ఏడు అసెంబ్లీ నియోజక వర్గానికి పోటీ చేసిన అభ్యర్థులు ఒక ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకోవాలి.వారికి పోలింగ్ బూత్ ల వారీగా పని విభజన చేసుకుని సమీక్ష చేసుకోవాలి.రేపు సాయంత్రం కంటోన్మెంట్‌లో కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవాలి.. ఉదయం 7 గంటలకే నాయకులు బస్తీ బాట పట్టాల్సిందే. ప్రణాళికబద్ధంగా ప్రచారం నిర్వహించుకోవాలి. మల్కాజిగిరి క్యాంపెయిన్ మోడల్ రాష్ట్రమంతా అనుసరించేలా నిర్వహించాలి. ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకం.. మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నిక అభ్యర్థిది కాదు... ముఖ్యమంత్రిది.. నా బలం.. నా బలగం మీరే..ఎట్టి పరిస్థితుల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందేనని పిలుపునిచ్చారు.

## కన్జర్వేషన్ జోన్లో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి: బీజేపీ



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 21) : నిభందనలకు విరుద్ధంగా కన్జర్వేషన్ జోన్లో విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ కమిటీ డిమాండ్ చేసింది. కార్పొరేషన్ పరిధిలోని స్ప్రింగ్ వ్యాలీలో గురువారం బీజేపీ ప్రతినిధులు పర్యటించారు. 2022 సెప్టెంబర్లో అనుమతులు లేవంటూ కూల్చివేసిన ప్రాంతంలోనే మళ్ళీ విల్లాల నిర్మాణాలు ఏవిధంగా జరుగుతున్నాయని ప్రశ్నించారు. బిల్డర్ల ధనదాహం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పార్క్ స్థలం, ఓపెన్ ప్లేస్లో వెలసిన ప్లాట్లకు అధికారులు అనుమతులు జారీ చేయడం దారుణమన్నారు. కోట్లాది రూపాయల స్థలానికి అధికారులు నిబంధనల కు విరుద్ధంగా అనుమతులు ఎలా జారీ చేస్తారన్నారు. పైగా జీం 1ఫ్లోర్కు ఆనుమతులు తీసుకుని జీం2 అంతస్థులు నిర్మిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారన్నారు. స్ప్రింగ్ వ్యాలీ కాలనీ ఓపెన్ స్పేస్ కన్జర్వేషన్ జోన్ నిషేధితల జాబితాలో ఉన్న కోట్లాది రూపామాణాల పై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, అక్రమంగా నిర్మిస్తున్న 8 విల్లాలను తొలిగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవడం తో పాటు, అనుమతులను వెంటనే రద్దు చేసి, బిల్డర్పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ బీజేపీ కమిటీ అధ్యక్షులు ఆకుల సతీష్, సెక్రటరీ అరుణావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్రాజు, ఉపాధ్యక్షులు మాధవరావు, ఓబీసి ప్రధాన కార్యదర్శి ముఖేష్, కాలనీ అధ్యక్షుడు శర్మ, నరోత్తంరెడ్డి, రాము, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ నూతన గవర్నర్ సిపి రాధాకృష్ణ రాజ్‌భవన్‌లో సన్మానించిన జూబ్లీహిల్స్ ఇంచార్జ్ నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్ 21 మార్చ్( వాయిస్ టుడే) ఇండియన్ రెడ్ క్రాస్ అసోసియేషన్ చైర్మన్ హైదరాబాద్ జిల్లా భీమ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో జూబ్లీహిల్స్ ఇంచార్జ్ వీ నవీన్ యాదవ్ జ్యోతి సాయినాథ్ యాదవ్ తదితరులు కలిసి శాలువాధార సత్కరించి పూల బొకేను అందజేశారు.

## రెండు వేర్వేరు సంఘటనలల్లో వివాహిత, మైనర్ బాలిక అదృశ్యం





కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (మార్చి 21) : అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత అదృశ్యమైన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధి లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని శ్రీ కాకుళం జిల్లా, సోంపేట మండలం, మామిడిపల్లి గ్రామానికి చెందిన కర్రి అశోక్, జ్యోత్స్న (23) దంపతులు. అశోక్ ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఉపాదినిమిత్తం తన సొంతగ్రామం నుండి మహానగరానికి వలసవచ్చాడు. నగరశివారులోని కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాష్ నగర్ డివిజన్పరిధి, సూరారం కాలనీలోని సుభాశ్ చంద్రబోస్నగర్లో నివాసముంటున్నాడు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమలో వెల్డర్గ పనిచేస్తున్నాడు. దంపతులు ఇద్దరు అన్యోన్యంగానే ఉంటున్నారు. అయితే ఈనెల 18వ తేదీన విధులు ముగించుకుని రాత్రి 8:30 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చిన అశోక్ కు తన భార్య కనిపించలేదు. దీంతో పరిసర ప్రాంతాలల్లో వెతికాడు. ఫోన్చేసినప్పటికి స్పందన లేకపోవడంతో బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో ఆరాతీసాడు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో గురువారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా తన భార్య జ్యోత్స్నకు గత కొన్ని రోజులుగా ఒక యువకుడి నుండి అనుమానాస్పద ఫోన్లు వస్తున్నట్లు అశోక్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

### మరో సంఘటనలో మైనర్ బాలిక అదృశ్యం... కిడ్నాప్ కేసు నమోదు...

సూరారం కాలనీలోని రెండవ ఓం జెండా వద్ద కిరాణషాపు నిర్వహిస్తున్న మనోజ్ కచ్వా కూతురు (18) 20 వ తేదీన సాయంత్రం 5 గంటల తర్వాత వారికి సమీపంలోనే నివాసముంటున్న తన నానమ్మ తొ వెళ్తున్నట్లు చెప్పి ఇంట్లోంచి బయటకు వెళ్లింది. అయితే రాత్రి పొద్దు పోతున్నప్పటికీ నాన్సీ ఇంటికి తిరిగిరాకపోవడంతో ఆందోళనకు గురైన మనోజ్కచ్వా ఆరా తీయగా అక్కడికి వెళ్లనట్లు తేలింది. దీంతో ఆందోళనకు గురైన ఆయన తన కూతురు ఆచూకీకోసం చట్టుపక్కల వెతకడంతో పాటు బంధువులు, స్నేహితుల ఇండ్లల్లో ఆరా తీసినా ఫలితం లేకుండా పోయింది. అయితే తమ సొంతప్రాంతం రాజస్థాన్లో బన్సిలాల్ అనే యువకుడు ప్రేమపేరుతో వెంటపడే వాడని, అతనిపై అక్కడి నాగోర్, గాంధీచౌక్పోలీస్ స్టేషన్లోనూ ఫిర్యాదు చేశాసినట్లు మనోజ్బ్వ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతనే రాజస్థాన్ నుండి వచ్చి తమ కూతురిని తీసుకెళ్లి ఉండవచ్చు అంటూ అనుమానం వ్యక్తం చేయగా పోలీసులు కిడ్నాప్, అదృశ్యం కేసులను నమోదు చేసి దర్యప్తు చేస్తున్నారు.

# కొత్తపేటలో టీమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనుల పరిశీలన

**ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించాలి.**

**మహేశ్వరం మెడికల్ కాలేజ్ పనులను వేగవంతం చేయాలి**

**వైద్య ఆరోగ్య శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు**





రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: మార్చి21 (వాయిస్ టుడే) కొత్తపేటలో నిర్మిస్తున్న టీమ్స్ హాస్పిటల్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కార్యాలయంలో, కొత్తపేటలో నిర్మిస్తున్న టీమ్స్ హాస్పిటల్, మహేశ్వరం మెడికల్ కాలేజీ పనులకు సంబంధించి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి సమావేశం నిర్వహించారు. మెడికల్ కాలేజీకి సంబంధించిన ప్రతిపాదనలు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది. ఖచ్చితమైన ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.

అనంతరం నిర్మాణంలో ఉన్న కొత్తపేట టీమ్స్ హాస్పిటల్ పనులను వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సెక్రెటరీ క్రిస్టినా చోంగ్తు, వైద్య ఆరోగ్య జాయింట్ సెక్రెటరీ సత్య నారాయణ, జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి పరిశీలించారు. టీమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఎల్ అండ్ టి ఇంజనీర్స్ వివరించారు. నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను తనిఖీ చేసారు. హాస్పటల్ నిర్మాణ పనుల పురోగతి పై ఆరా తీస్తూ, పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను సెక్రటరీ ఆదేశించారు. ఈ పర్యటనలో వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రెటరీ సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ వాణి, గచ్చిబౌలి టీమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ విమల థామస్, వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రియ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు, ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, తహశీల్దార్లు జానకి, విజయలక్ష్మి, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటా.. నన్ను ఎంపిగా గెలిపించండి

**మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి**

**మల్కాజ్ గిరి పార్లమెంటులో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం : ఎమ్మెల్యే కేవీ వివేకానంద**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మల్కాజ్ గిరి పార్లమెంటులో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేవీ వివేకానంద ధీమా వ్యక్తంచేశారు. కేసిఆర్ నాయకత్వాన్ని బలోపేతం చేసి,బీఆర్ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లడం ఖాయమని ఎమ్మెల్యే కేవీ వివేకానంద చెప్పారు. ఓటుకు నోటు కేసులో ఉన్న రేవంత్ రెడ్డినీ సీఎంగా ఎంపిక చేయడంలోనే కాంగ్రెస్ ద్వంద్వ నీతి అర్థమవుతుందని ఎమ్మెల్యే కేవీ వివేకానంద విమర్శించారు. వైఎస్ తప్ప ఒక్క ముఖ్యమంత్రి కూడా ఐదేళ్లు పూర్తి కాలం పనిచేయలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ లో కుర్చీల కొట్లాట ఎప్పుడు కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. దేశంలోనే క్రమశిక్షణ గల ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని ఎమ్మెల్యే కేవీ వివేకానంద వివరించారు. కార్యకర్తలంతా మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం పని చేయాలనీ ఎమ్మెల్యే కేవీ వివేకానంద పిలుపునిచ్చారు.నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటా..నన్ను మల్కాజ్ గిరి ఎంపీగా గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలను కోరారు. కేసిఆర్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. మీ కుటుంబంలో ఒక సభ్యునిగా నన్ను దీవించాలని మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని రాగిడి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఓడిన వాళ్ళను, రాజకీయ నిరుద్యోగులకు మల్కాజ్ గిరి ప్రజలు మద్దతు ఇవ్వొద్దని సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజవర్గంలో భారీ మెజారిటీ వచ్చేలా పని చేయాలనీ కార్యకర్తలను మల్కాజ్ గిరి లోక్ సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోరారు. ఎంపీగా గెలిపిస్తే ఎమ్మెల్యే కేవీ వివేకానందతో కలిసి కుత్బుల్లాపూర్ అభివృద్ధికి పాటుపడుతానని రాగిడి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, సీనియర్ నేతలు, డివిజన్ అధ్యక్షులు, మహిళ, యువజన నేతలు, ఉద్యమకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## లక్ష్మి నారాయణ కాలనీ డ్రైనేజ్ సమస్యలపై ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి కి వినతిపత్రం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్,లక్ష్మి నారాయణ కాలనీ(ఐడిఏ) లో డ్రైనేజ్ సమస్య ఎక్కువగా ఉండటం వల్ల మురుగునీరు ఇంట్లోకి వచ్చి జనాలు అరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని వారి సమస్యలను ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డికి వినతి పత్రం ద్వారా తెలియజేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తామని ,సంబందిత అధికారులతో మాట్లాడి అ సమస్యను పరిస్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు పాయసం గొపాల్ ,బోడ్డు రవిందర్,యాదగిరి యాదవ్ ,శివ రెడ్డి, శివకుమార్, రాఘవేందర్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి

**జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు**

**జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి ప్రజా దర్బార్ విజ్ఞప్తులను తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గంలో స్థానిక సమస్యలపై నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి నిర్వహించిన ప్రజాదర్బార్ కు విశేష స్పందన లభిస్తుంది.ప్రజా దర్బార్ కు వచ్చిన ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్టుగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా దర్బార్లో వచ్చిన విజ్ఞప్తులను జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మంత్రిని పరమేశ్వర్ రెడ్డి కోరారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు గారు సానుకూలంగా స్పందించారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.



## విద్యార్థుల కారణంగా రహదారిపై ట్రాఫిక్

### విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఏసీపి కేపీవి రాజ్

ఇబ్రహీంపట్నం: మార్చి21 (వాయిస్ టుడే) ఇబ్రహీంపట్నం మండలం, మంగళపల్లి పరిధిలోని సివిఆర్ ఇంజనీరింగ్ కళాశాల, రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఫేర్వెల్ పార్టీ సందర్భంగా నాగార్జునసాగర్ రహదారి, కోహెడ ఎక్స్ రోడ్ నుంచి సివిఆర్ కాలేజీ వరకు సుమారుగా 20 వాహనాలతో భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ క్రమంలో రోడ్డుపై పూర్తిగా ట్రాఫిక్ అంతరాయం కలగడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. అటుగా వచ్చిన అంబులెన్స్ ట్రాఫిక్ లో ఇరుక్కుని ఇబ్బందికి గురై ఉండడంతో అంబులెన్స్ కు దారి ఇవ్వకుండా విద్యార్థులు ర్యాలీ కొనసాగిస్తుండడంతో సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం పోలీసులు సీఐ, ఎస్ఐ అక్కడికి చేరుకొని వాహనాలను అదుపులోకి తీసుకొని ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ తరలించి, విద్యార్థులను పిలిపించి ఏసిపి, కెపివి రాజు, సిఐ సత్యనారాయణ, ఎస్సై మారయ్యలు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఇకముందు ఇలాంటి ఆకృత్యాలకు పాల్పడవద్దని, మరొకమారు ఇలాంటి చర్యలకు పాల్పడితే తగిన శిక్ష పడుతుందని హెచ్చరించారు.




## దివ్యాంగుల సమస్యలను మేనిఫెస్టోలో పొందు పరచాలి

### డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ నేషనల్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్

సికింద్రాబాద్ మార్చ్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): దివ్యాంగులు సమస్యలను అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో పొందు పరచాలని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ది డెఫ్ నేషనల్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం తన కార్యాలయంలో నేషనల్ కో కన్వీనర్లు వి భారతి, కే వెంకటేష్ గౌడ్ తో కలిసి బధిరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అర్హులైన దివ్యాంగులకు ఒకే రకంగా పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రాష్ట్రాల్లో ఎంపీ లాండ్స్ కింద 25 కోట్ల రూపాయల నిధులు కేటాయించి దివ్యాంగుల సంక్షేమం అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. రేషన్ దుకాణాల ద్వారా దివ్యాంగులకు అన్ని రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. 2016 దివ్యాంగుల పరిరక్షణ చట్టం అన్ని రాష్ట్రాల్లో పటిష్టం చేయాలని, పార్లమెంట్ చట్టసభల్లో దివ్యాంగులకు నాలుగు శాతం టికెట్లు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రేమ్ కుమార్, కరీం మున్నీసా తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయాలి

### టీఎస్ ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం టి శివప్రసాద్

సికింద్రాబాద్, మార్చ్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలోని హెచ్ఐవి ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఉద్యోగులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ డిపార్ట్మెంట్లో విలీనం చేసి న్యాయం చేయాలని తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి శివప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శివప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ గా కొనసాగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా 800 ల పైచిలుకు ఉద్యోగులు గత 20 సంవత్సరాలుగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారని తెలిపారు. హెచ్ఐవి పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి సేవలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని సొసైటీగా ఉన్న ఎయిడ్స్ కంట్రోల్ ను హెల్త్ డిపార్ట్మెంట్లో విలీనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్ కుమార్, శ్రీదేవి, నాగరాజు, నరేందర్, శ్యాంసుందర్, నాగమణి, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు అక్రమాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



జూబ్లీహిల్స్ మార్చ్ 21( వాయిస్ టుడే) : బోరబండ చెందిన కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ జి నరసింహ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకంలో అక్రమాలు జరిగాయంటూ స్థానికులు వాపోతున్నారు దళితుల పేరిట కొంతమంది అగ్రకులాల వారు ఎస్సీ సర్టిఫికెట్ సృష్టించి అక్రమంగా లక్షల రూపాయలు కాజేసినట్టు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అసలైన లబ్ధిదారులు వాపోయారు త్వరలో ఈ యొక్క అక్రమాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలన్నీ సామాన్యులకు అందే విధంగా గత ప్రభుత్వం చూడలేదని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపైన దృష్టి సారించి సరైన న్యాయం చేకూర్చాలని కోరుతున్నారు

# విజయవంతంగా మున్నూరు కాపు కృతజ్ఞతా సభ

### కొండా దేవయ్య పటేల్‌ను మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించాలని ఏకగ్రీవ తీర్మానం

### హాజరైన ప్రముఖులు, మున్నూరు కాపు 33 జిల్లాల ప్రముఖులు



బాగ్ లింగంపల్లి :- 21 మార్చ్ 2024: ( వాయిస్ టూడే) కాంగ్రెస్ ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రులకు, శాసనసభ్యులకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కృతజ్ఞతా సభ విజయవంతం అయింది .మున్నూరు కాపు రాష్ట్ర సంఘాలు 33 జిల్లాల అధ్యక్షులు ,రాష్ట్ర, జిల్లా కార్యవర్గ ముఖ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ,డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు ,సంగీత నాటక అకాడమీ చైర్మన్ పుంజాల అలేఖ్య, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత ,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ కొనగల మహేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల రత్నాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్పొరేషన్ ఏర్పాటు వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద మున్నూరు కాపులకు లబ్ధి చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గత రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపు సమస్యలపై కృషి చేస్తున్న కొండా దేవయ్య పటేల్ కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు డెవలప్మెంట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవిపటేల్, తెలంగాణ మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్, కన్వీనర్ చింతపండు మహేందర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్వి మహేందర్ పటేల్, పెద్దలు బూరుగు బావి హనుమంతరావు, ఓ బి సి చైర్మన్ తూము వినయ్ , రాష్ట్ర కార్యదర్శి ముత్యాల రాజశేఖర్, గ్రేట్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు దేశెట్టి శివ , మున్నూరు కాపు సంఘ రాష్ట్ర జిల్లా నాయకులు ఆకుల బాలకృష్ణ ,మామిడి అశోక్ ,రాయుడు పటేల్ ,యాదా క్రాంతి వల్లాల ప్రసాదరావు , తేళ్ల హరికృష్ణ, బాపట్ల మురళి ,కొట్టే మహేష్ తదితర ఆయా జిల్లాల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ముఖ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపులకు గత ప్రభుత్వంలో న్యాయం జరగలే

### ఎమ్మెల్యే దానం నాగేందర్

### 6 గ్యారంటీలను అమలు చేస్తున్నాం: వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



సికింద్రాబాద్ మార్చ్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): మున్నూరు కాపులకు జరుగుతున్న అన్యాయం పై గత ప్రభుత్వంలో విజ్ఞప్తులు చేసిన గుర్తించకుండా నిర్లక్ష్యం జరిగిందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. గత ప్రభుత్వంలో న్యాయం జరగలేదని ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని విశ్వాసం, మున్నూరు కాపులకు దక్కాల్సిన గౌరవం దక్కుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాల ఆధ్వర్యంలో గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులు శాసనసభ్యులకు కృతజ్ఞత సభ కొండ దేవయ్య పటేల్ నేతృతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే మున్నూరు కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. అత్యధిక నిధులు కేటాయించుకొని మున్నూరు కాపు భవనాన్ని నిర్మించుకుందామన్నారు. మున్నూరు కాపుల సమస్యలు డిమాండ్ల కొరకు అందరు ఐక్యంగా ఏకతాటిపైకి రావాలని, న్యాయమైన డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామని తెలిపారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మున్నూరు కాపులను పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పందించి ఈ ప్రభుత్వంలో కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. ఇప్పటికే 100 రోజులో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తూ అనేక సంక్షేమ పథకాలకు రూపకల్పన చేస్తూ పేద ప్రజల కోసం ఉపయోగపడే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మున్నూరు కాపుల సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలని సూచించారు. అనంతరం కొండ దేవయ్య పటేల్ కు మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని సభ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పుంజాల వినయ్ కుమార్, కాసుల బాలరాజు, మాటక అకాడమీ చైర్మన్ పుంజాల అలేఖ్య, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొనగల మహేష్, రత్నాకర్, ఎడ్ల రవి, బండి సంజీవ్,అర్వి మహేందర్, దేశెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలివ్వడం ఖాయం

### ఎన్నికల తర్వాత ప్రక్రియ ప్రారంభిస్తాం: మంత్రి పొంగులేటి

అర్హులైన జర్నలిస్టులందరికీ ఏడాది లోపు ఇండ్లు లేదా ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి ప్లాన్ చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత దీనిపై పూర్తి సమీక్ష జరిపి ప్రణాళికను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు పిల్లి రాంచందర్, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తదితరులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి తమ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పదేళ్లుగా జర్నలిస్టులు అన్యాయానికి గురయ్యారని, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు లేదా ఇండ్లు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని అన్నారు. జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలను ఏకతాటిపై తీసుకువచ్చి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ పరిధిలో ఎన్ని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ్రేటర్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్యను అడిగి తెలుసుకున్నారు. పాత సొసైటీలతో పాటు కొన్ని కొత్తగా ఏర్పడిన సొసైటీలు కూడా ఉన్నాయని వివరించారు. తమ సొసైటీ 2008లో ఏర్పడిందని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని దాదాపు నలభై ఏళ్ళకు పైబడి జర్నలిస్టుగా పని చేస్తున్న దాదాపు 1200 మంది ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈ సొసైటీలో సభ్యులుగా ఉన్నారని మంత్రికి తెలిపారు. జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళస్థలాలే తప్ప ఆ తర్వాత ఏ ప్రభుత్వం ఇవ్వలేదని సొసైటీ ప్రతినిధులు అన్నారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత జర్నలిస్టుల ఇళ్ళస్థలాలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి రూట్ మ్యాప్ తయారు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# ధర్మం గెలిచింది

### బండ్లగూడ జాగీర్ హస్తమయం

### మేయర్‌పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం








మణికొండ, మార్చి 21(వాయిస్ టూడే): నిన్నటి వరకు బండ్లగూడ జాగీర్ బీఆర్ఎస్ ఆధీనంలో ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారి.. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఒక్కసారి గా పరిస్థితులు మారిపోయాయి. మేయర్ పనితీరుపై వ్యతిరేకత, చేవళ్ళ బి అర్ ఎస్ పార్లమెంటు సభ్యుడు రంజిత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరిక అవిశ్వాసానికి బలం చేకూరింది.




### నెగ్గిన బండ్లగూడ జాగీర్ అవిశ్వాసం

ఆర్డీవో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బండ్లగూడ కార్పొరేషన్ లో మేయర్ పై పెట్టిన అవిశ్వాసం నెగ్గిందని ఆర్డిఓ వెంకట్ రెడ్డి, జాగిర్ కమిషనర్ బి.శరత్ చంద్ర తో కలిసి విలేకరుల సమావేశంలో ప్రకటించారు. అవిశ్వాసంలో 16 కార్పొరేటర్లు తలారి చంద్రశేఖర్ , సంతోషి కుమారి రాజిరెడ్డి, మంద రవీంద్ర రెడ్డి, షాపురం శ్రీనాథరెడ్డి, బుర్ర గోపాల్ గౌడ్, లంకల నిఖిలా సంగ రెడ్డి, జాతావత్ ప్రశాంత్ నాయక్ , అస్లాం బిన్ మహమ్మద్, ముద్దం.రాము , రావులకొల మాలతి నాగరాజు, ఆసియ బేగం కాజా, పూలపల్లి రాజేందర్ రెడ్డి , షాపురం పుష్పమ్మ, మద్దెల లత ప్రేమ్ గౌడ్, నాగుల స్రవంతి నరేందర్, బొర్రా అనిత వెంకటేష్ ముదిరాజ్ పాల్గొన్నారని. మరో ఐదుగురు కార్పొరేటర్లు తలారి



పద్మావతి పాండు, కే.పద్మావతి పాపయ్య యాదవ్, గోకరిలత సురేష్ గౌడ్, బుర్ర సాయి సాగర్ గౌడ్, బుర్ర మహేందర్ గౌడ్ గైరజరయ్యారని తెలిపారు. కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాతనే మేయర్ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని ఆర్డీవో వెంకటరెడ్డి తెలిపారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి21) రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో భాగంగానే ఈ రోజు జిల్లాతో సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఎస్పీ రోహిత్ రాజు తో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఐపీఎస్ కూడా పాల్గొన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అధికారుల సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా ఈ సమావేశంలో చర్చించారు.ఎన్నికల్లో అక్రమంగా నగదు మద్యం సరఫరాను నిరోధించేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను,10 ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24/7 వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు చేపడుతున్న అన్ని చర్యలను నిశితంగా పరిశీలిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు మద్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేసారు.

## చిన్నారులకు చిరుధాన్యలతో కూడిన పిండి పదార్థాల పంపిణీ



ఇల్లంతకుంట : ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం లో చిన్నారులకు చిరుధాన్యలతో కూడిన పిండి పదార్థాలను ఐసిడిఎస్ సూపర్ వైజర్ సూర్యకళ గురువారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుదన్యాలతో తయారుచేసిన పిండిపదార్థాల లో పోషకాలు మెండుగా ఉంటాయని, అట్టి ఆహార పదార్థాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యురాలు తీగల పుష్పలత, అంగన్వాడీ టీచర్లు బండారి మంగ, వెంకవ్వ, గ్రామ కార్యదర్శి విజయలక్ష్మి, సిఏ లు కదం జయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

అశ్వాపురం, మార్చి 21:(వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలో ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా ఎఫ్ఆర్ఓ రమేష్ ఆద్వర్యంలో శుక్రవారం పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని నినాదాలు చేస్తూ నర్సరీ నుండి మొండికుంట ప్రధాన రహదారి వెంట ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు వీరబాబు, సుజాత,సెక్షన్ ఆఫీసర్లు శంకర్, నాగరాజు, బీట్ ఆఫీసర్లు లక్ష్మణ్, రమేష్, రాంబాబు, వాణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు నాలుగు కిలోల గోటి తలంబ్రాలు



వాయిస్ టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ: గత నెల రోజుల నుండి బాపూజీ నగర్ లోని ఆంజనేయ స్వామి వారి గుడి నందు సీతారామ సేవాదళ్ మహిళా భక్తులు గోటి తలంబ్రాలు వలిచారు. ఆ తలంబ్రాలు సుమారుగా ఒక నాలుగు కిలోలు అయోధ్యకు పంపించడం జరిగింది ఇంకొక నాలుగు కిలోలు ఈరోజు ఊరేగింపుగా బాపూజీ నగర్ నుండి శాస్త్రి రోడ్ లోని దశావతారములు గల శ్రీ సీతారామాలయం నందు పూజ చేయించి మళ్లీ బాపూజీ నగర్ లోని ఆంజనేయ స్వామి వారి గుడికి తీసుకొని వెళ్లి ఎల్లుండి భద్రాచలం శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారాముల దేవాలయంలో వేద పండితులకు అప్పగిస్తారు పాల్గొన్నది సూరమ్మ చెన్నమ్మ సరిత ఇంకా అనేకమంది మహిళా భక్తులు పాల్గొన్నారు

## ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంని సన్మానించిన దర్గాయి హరిప్రసాద్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పిసిసి ఎస్సి విభాగం రాష్ట్ర అధ్యక్షులు నాగరి ప్రీతం గురువారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు హరిప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలు పట్టణాల నుండి విచ్చేసిన ఎస్సి విభాగం నాయకులు కార్యకర్తలు గాంధీభవన్ లో జరిగిన అభినందన సభలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు, దళిత వ్యతిరేక విధానాలపై ప్రాణాలకు తెగించి పోరాడి ఎన్నో కష్టాలను నష్టాలను కేసులను అనుభవించి అధిష్టానం ఆదేశం మేరకు శాసనసభ టికెట్ కూడా త్యాగం చేసిన ప్రితమన్నకి న్యాయం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించడం హర్షనీయమని ప్రితమన్న నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద దళిత కుటుంబాలలో వెలుగులు చూస్తామని దళిత కుటుంబాలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చే బాధ్యత ప్రితమన్న తీసుకుంటాడని ప్రితమన్న భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా లో ఉన్న తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన లక్ష్మీనరసింహస్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం స్వామివారి చిత్రపటం శాలువాలు అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ విభాగం కన్వీనర్ నాగారం శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొండాపురం గణేష్, గోపి శ్రీనివాస్, చిలుకా కిష్టయ్య,మల్లేష్,సోమన్న, ఊదరి శ్రీనివాస్, బింగి శ్రీనివాస్, కుక్క బాల నరసింహ, సన్నాయిల రఘు, ఎనుతుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ భారత్ గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 21) శ్రీ లక్ష్మి భారత్ గ్యాస్ పెనగడప వారీ ఆద్వర్యం లో బాబూ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాటశాల నందు గ్యాస్ వినియోగం పైన నిర్వాహకులు లక్ష్మీ రమ్య, అన్వేష్ గుప్తా లు విద్యార్థుందరికీ అవగాహన సదస్సు నిర్వహించినారు. గ్యాస్ వినియోగం లో సేఫ్టీ క్లినిక్ పేరుతో సంరక్షణ చర్యలను గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాటశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు షేక్ దస్తగిరి ముఖ్య అతిధిగా మాట్లాడుతూ గ్యాస్ వాడకం ఎంతో మంచి సౌకర్యం అని అలాగే అంత ప్రమాద కరమైనదని , వంటింట్లో ఏమరుపాటు గా ఉంటే ప్రమాదాలు జరుగుతాయని అన్నారు. గ్యాస్ వినియోగం పైన తమ పాఠశాల ను ఎంచుకొని విద్యార్థులకు అవగాహన కల్పించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడ తెలుసుకున్న విషయాలను ఇంటి వద్ద తమ తల్లిదండ్రులకు కూడా తెలపాలని విద్యార్థులందరికీ సూచించారు. అంతకు ముందు పాటశాలలో విద్యార్థుల కు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విజేతల కు బహుమతులు ముఖ్య అతిధి పాటశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ దస్తగిరి చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి భారత్ గ్యాస్ పెనగడప నిర్వాహకులు లక్ష్మీ రమ్య, అన్వేష్ గుప్తా ల తో పాటు ఉపాధ్యాయులు తిరుపతి , విజయ , జ్యోతి, శ్రీదేవీ, పుస్పా రాణి, ఉషారాణి, ఏసురత్నం, లు పాల్గొన్నారు.



## పేద విద్యార్థికి ఉన్నత విద్య కోసం1 లక్ష రూ ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డీ

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా, మార్చు 21: పాలమూరు/ దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన గొల్ల నర్సింహ యాదవ్ కూతురు ఐశ్వర్య నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి కామినేని కాలేజీలో ఎంబిబిఎస్ విద్య అభ్యసిస్తున్నది, సందర్భంగా విద్యార్థి కి కాలేజీ ఫీజు కోసం1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు తమ కూతురు భవిష్యత్తు కోసం, ఆర్థిక సహాయం చేసి, సహకారం అందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఐశ్వర్య తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ

**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి....**

**మూడో అంతస్తులో పరీక్షా కేంద్రాలు పెట్టడంపై కలెక్టర్ ఆగ్రహం..**

**సెల్ ఫోన్ లు అనుమతించవద్దు: జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.**

సూర్యాపేట, మార్చి 21(వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట పట్టణంలోని శ్రీ చైతన్య స్కూలు లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు. గురువారం పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి మూడవ అంతస్తులు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు మూడవ అంతస్తులో పరీక్ష కేంద్రాలను పెట్టడం వల్ల కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు . విద్యార్థులు పరీక్ష రాయటానికి మూడంతస్తుల ఎక్కి రావటం వలన విద్యార్థులు అలసటపాలవుతారని ఇలాంటి పొరపాట్లు మరల చేయవద్దని ఇన్చార్జి డిఈఓ శైలజను ఆదేశించారు. ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని, సెల్ ఫోన్లు ఎవరు తీసుకొని రావద్దని కలెక్టర్ సూచించారు. ఈరోజు జరిగిన ఇంగ్లీష్ పరీక్షకు 179 మందికి గాను 179 మంది హాజరయ్యారని, చీఫ్ సూపర్డెంట్ తబిత కలెక్టర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇంచార్జి ఎంఈఓ శైలజ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాలను వేంటనే ఏర్పాటు చేయాలి: దేవరం వెంకటరెడ్డి



సూర్యాపేట ,మార్చ్ 21(వాయిస్ టుడే ప్రతినిధి) ప్రభుత్వం తక్షణమే ఐకెపి కేంద్రాలను ప్రారంభించి దళారుల చేతిలో రైతులు మోసపోకుండా చూడాలని రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి మాట్లాడారు. ఇప్పటికే వివిధ గ్రామాలలో రైతులు వరి కోతలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఐకెపి సెంటర్లు ప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం అన్ని గ్రామాలలో యుద్ధ ప్రాతిపాదికన ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేసి రైతాంగం పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.లేనియెడల రైతులు బి దళారులకు మద్దతు ధర కాకుండా తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వేంటనే ఐకెపి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## ఇసుక డాంపులను పరిశీలించిన జిల్లా మైన్స్ ఏడీ సంజయ్ కుమార్



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : జడ్చర్ల /మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లి గ్రామ శివారులోని ఇసుక డంపులను ఉన్న తరలించేందుకు కొందరు జిల్లా కేంద్రంలోని నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం పేరిట అనుమతులు పొంది. అనుమతుల పేరుతొ అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని గ్రామ రైతులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా మైన్స్ ఏడీ సంజయ్ కుమార్ అదేశాల మేరకు మైన్స్ సర్వేర్ అధికారి సుజాత, మిడ్జిల్ ఆర్ ఐ అంబిక, జూనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య లతో పాటు మరికొందరు అధికారులు ఇసుకను తీసుకవెళుతున్న ప్రదేశాన్ని పరిశీలించారు. అస్పత్రికి తరలించకుండ ఇతర ప్రాంతాలకు ఇసుకను తరలించిన అధారాలను రైతులు, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అధికారులకు చూపించారు. ప్రస్తుతం ఉన్న ఇసుక నిల్వలను కొలతలు తీసుకుని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని మైన్స్ సర్వేయర్ సుజాత తెలిపారు. సర్వేనంబర్ 386/2లో గల తన స్వంత భూమిలో తనకు తెలియకుండా ఇసుకను డంపు చేశారని, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇసుకను కాలి చేస్తున్నారని రైతు పందుగ బాల్ రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. తన భూమి నుంచి ఇసుకను తరలించకుండ నిలిపివేయాలని బాల్ రెడ్డి అధికారులను కోరారు. గ్రామస్తుల వివరణ ప్రకారం ఎంతటి వారినైనా తప్పుడు పత్రాలతో అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు మైనింగ్ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి సంజయ్ కుమార్, సుజాత, మండల్ ఆర్ ఐ అంబిక, తదితరులు అధికారులు గ్రామ రైతులు పాల్గొన్నారు

# పంతంగి పెద్దమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపు**



సూర్యాపేట/మోతే: మార్చి21( వాయిస్ టుడే ప్రతినిధి). తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులుఅన్నారు.గురువారం మండల పరిధిలోని బుర్కా చర్ల గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు పంతంగి పెద్దమ్మ సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మాట్లాడుతూ నాటి వీర తెలంగాణ సాయుధ పోరాటంలో బుర్కచర్ల గ్రామం ప్రముఖపాత్రపోషించిందన్నారు. ఈ గ్రామంలో పంతంగి సాయిలు నాటి వీర తెలంగాణ రైతాంగ ఆయుధ పోరాటంలో కీలకంగా పనిచేసే దొరలు, భూస్వాములు, జాగిరిదారులకు వ్యతిరేకంగా పోరాటం నడిపారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం అనంతరం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో ఆ తర్వాత సిపిఎం వైపు వచ్చి కడదాకా పేద ప్రజల పక్షాన పని చేశారని అన్నారు. ఆయన భార్య పంతంగి పెద్దమ్మ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం కలిగి కడవరకు ఎర్రజెండా నీడలో పయనించారని గుర్తు చేశారు. ఇంటికి వచ్చిన కార్యకర్తల పట్ల ఎంతో ప్రేమను కనపరిచి వచ్చిన వారికి అన్నం పెట్టి వారి యోగక్షేమాలను తెలుసుకునే వారని అన్నారు. శత్రువులు అనేక ఇబ్బందులు గురిచేసిన తన భర్త పంతంగి సాయిలుకు అండగా ఉందన్నారు.ఆమె కుమారులు సైతం నేటి వరకు సిపిఎం రాజకీయాల్లో పనిచేస్తూ తల్లిదండ్రుల ఆశలను కొనసాగిస్తున్నారని అన్నారు. అమరులు పంతంగి సాయిలు, పెద్దమ్మ ల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిబెల్లంకొండ వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు అబ్బ గాని బిక్షం, సిపిఎం పార్టీ గ్రామ నాయకురాలు జెర్రిపోతుల లక్ష్మమ్మ, వాడగల సామ్రాజ్యం, మరియమ్మ, వెంకటమ్మ, పుల్లమ్మ, రాములమ్మ,పంతంగి పెద్దమ్మ కుటుంబ సభ్యులు పంతంగి నరసయ్య, గోపాల్, లింగమ్మ, పంతంగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలుపరచాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికలు 2024 దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనికి వచ్చినందున జిల్లాలో పోలీసు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీములు తనిఖీలలో స్వాధీనం చేసుకున్న 50 వేల రూపాయలు మించి నగదు, ఇతర వస్తువులను పరిశీలించి విడుదల చేసేందుకు జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదు, వస్తువులను విడుదల చేసేందుకు వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను జిల్లా కలక్టరేటు కార్యాలయం రెండవ ఫ్లోర్ లోని 28 వ రూమ్ నెంబరులో ఉన్న కమిటీ కన్వీనర్, జనరల్ మేనేజరు, జిల్లా పరిశ్రమల కేంద్రం కార్యాలయములో గ్రీవెన్స్ కమిటీ పరిశీలిస్తుందని, ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్లవద్దని, అలా దొరికిన నగదును సీజ్ చేసి డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు.ఎన్నికలకు సంబంధం లేదని సరైన ఆధారాలు చూపితే తిరిగి ఇచ్చేస్తారని, అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, వివాహం, ఇతర అవసరాలకు తీసుకెళ్లేవారు సరైన పత్రాలతో నగదు తీసుకెళ్లాలని సూచించారు. ఆధారాలు లేక సీజ్ అయిన నగదు విషయమై అప్పీలు చేసుకునేందుకు సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవడానికి గ్రీనెన్స్ కమిటీ కన్వీనర్ జె.రాజేశ్వర్ రెడ్డి సెల్ నెంబరు 9848156183 సంప్రదించాలని తెలిపారు.

## తాగునీరుకై తక్షణమే చర్యలు చేపట్టండి

### – భూక్య తిరుపతి నాయక్



కరీంనగర్ టౌన్, మార్చి 21( వాయిస్ టుడే): గత కొద్ది రోజులుగా చింతకుంట గ్రామంలో ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నారని ముఖ్యంగా శాంతినగర్ ప్రగతి నగర్ వినాయక నగర్ ప్రజలకు విపరీతంగా ఎండ ఉండడంతో గ్రౌండ్ లెవెల్ వాటర్ తగ్గడంతో ప్రజలు నిత్యావసరాల కోసం మంచినీటి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇంకా రానున్న రోజుల్లో మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వము మరియు జిల్లా యంత్రాంగం స్పందించి ప్రజలను మంచినీటి ఇబ్బందులు పడకుండా ఆదుకోవడం కోసం ప్రత్యేక నిధులు కేటాయించి హ్యాండ్ బోర్లు మరియు బోర్లను మరియు ఇతర సౌకర్యాలను కల్పించడం కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ సర్కార్ కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎత్తిపోసిన నీటితో నిరుడు మార్చి నెలలో దిగువ మానేరు జలాశయం కళకళలాడింది. ఇతర జిల్లాలకు తాగు, సాగు నీరందించింది. జూన్ నెల వరకు కూడా రిజర్వాయర్‌లో నీరు నిలువ ఉన్నది. యాసంగి వరిసాగుకు ఆయకట్టు భూములకు పూర్తి స్థాయిలో సాగునీరందించింది. ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ఎస్సారెస్పీ నుంచి నీరు విడుదల చేయకపోవడం, కాళేశ్వరం ప్రాజెక్టును సక్రమంగా వినియోగించక పోవడంతో మధ్యలోనే రిజర్వాయర్ ఖాళీ అయింది. మరికొద్దిరోజుల్లో డెడ్‌స్టోరేజీకి వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పూర్తి స్థాయిలో ఆయకట్టుకు నీరందే అవకాశాలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం కనిపిస్తున్నది. ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే ప్రజలు రోడ్డెక్కి పరిస్థితి ఏర్పడిందని జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## ప్రమాదం జరిగితే ఆ నష్టాన్ని ఎవరు పూడ్చాలి





వాయిస్ టుడే ప్రతినిధి సూర్యాపేట జిల్లా :నిర్లక్ష్యమైన పనులు.. ప్రైవేట్ వ్యక్తుల చేతిలో దురాజ్ పల్లి నుండి సూర్యాపేటకు వచ్చే దారిలో నేషనల్ హైవే పై మట్టి రాళ్లు.. నిర్లక్ష్యంగా హైవేపై జాతీయ రహదారిపై మట్టిని పోశారు .అందులో రాళ్లు ఉన్నాయి .అత్యంత వేగంతో వెళ్లే ఈ రహదారిలో దాదాపుగా 90 కిలోమీటర్ల వేగంతో వెళ్లే కార్లు 80 కిలోమీటర్ల వేగంతో వెళ్లే లారీలు ఈ మట్టిపై వెళ్తే స్లిప్ అయ్యి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి ఈ ప్రైవేటు వ్యక్తులు వెంటనే ఆ మట్టిని తొలగించి ప్రమాదం జరగకుండా చూసే బాధ్యత రోడ్డు నిర్వహణ కాంట్రాక్టర్ పై ఉందని బహుజన ముక్తి పార్టీ పల్లేటి రమేష్ కుమార్ డిమాండ్ చేశారు.

## మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో చల్ల వంశీ చందర్ రెడ్డి గెలుపు ఖాయం

### జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ముఖ్యఅతిథిగా పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి మరియు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి. మాట్లాడుతూ మన పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చల్ల వంశీ చందర్ రెడ్డి. కల్వకుర్తి ఎమ్మెల్యే టికెట్ ను త్యాగం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారన్నారు.జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి ఆర్ఎంబి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో మాట్లాడి 160 పైచిలుకు కోట్ల బడ్జెట్ రావడానికి వంశీ చందర్ కృషి చేశారని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మన మహబూబగర్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని గెలిపించుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి మన మహబూబ్ నగర్ జిల్లాకు నిధులు తీసుకొచ్చి మన జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి కృషి చేస్తారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మన అభ్యర్థి వంశీచందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ కి గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమానికి జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో త్రాగునీటి ఎద్దడి నివారణకు పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నాం

**వేగవంతంగా అప్రోచ్ కెనాల్ పనుల పూర్తితో శనివారం త్రాగునీరు సరఫరా**

**ఇంజనీర్లకు దిశానిర్దేశం**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్**



సూర్యాపేట, మార్చి21 (వాయిస్ టుడే ప్రతినిధి.) జిల్లాలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి కలగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని వెబెక్స్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో నీటి ఎద్దడిని గుర్తించి తగు చర్యలకై నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. త్రాగునీరు అయ్యే పైపులు ఎవరైనా పగలకొట్టడం జరిగితే పరిశీలన చేసి అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. అత్యవసర గ్రామాల్లో ట్యాంకర్స్ ద్వారా త్రాగు నీటి సరఫరా చేయాలని ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్ల ను ఆదేశించారు. గ్రామాల్లో చేతి పంపులలో గల మట్టి, మరమ్మతులు అందుబాటులో ఉన్న నిధులతో చేపట్టాలని సూచించారు. జి.పి. లు, మున్సిలల్ వార్డులలో ఆయా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఫోటోలు పెట్టాలని సూచించారు.

పాలేరులో ఇంటెక్ వెల్ కి నీరు అందక పోవడం తో అప్రోచ్ కెనాల్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్రోచ్ కాలువ పనులు వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. వేసవి దృష్ట్యా సంబంధిత ప్రాంత ప్రజలకు త్వరితగతిన త్రాగునీరు అందించాలని సూచించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున ఇప్పటికే పాలేరు రిజర్వాయర్ లో నీటి నిలువలు తగ్గడం తో ఇంటెక్ వెల్ కి నీరు అందకపోవడం వలన అప్రోచ్ కెనాల్ కి నీరు అందక గతంలో వర్షపు వరద నీరు, బురద మట్టి తో పూడి పోవడంతో అట్టి పనులను మిషన్ లతో వేగవంతంగా చేపట్టడం జరుగుతుందని శనివారం నాటికి త్రాగు నీరు సరఫరా చేస్తామని తెలిపారు.

సూర్యాపేట నియోజక వర్గంలో ఆత్మకూరు (ఎస్ ), చివ్వేంల, సూర్యాపేట అలాగే కోదాడ నియోజక వర్గంలోని మోతె , తుంగతుర్తి నియోజక వర్గంలో జాజిరెడ్డి గూడెం, మద్దిరాల, నాగారం, నూతనకల్, తుంగతుర్తి అలాగే సూర్యాపేట మున్సిపాలిటీ లో 7 వార్డులలో మొత్తం 169 గ్రామ పంచాయతీలు అలాగే సూర్యాపేటలో విలీనం అయిన 24 మొత్తం 353 హాబీటెషన్ల కు శనివారం రోజున త్రాగునీటిని అందిచడం జరుగుతుందని ఆయా మండల, మున్సిపాలిటీ ప్రజలు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో నిర్వహించాల్సి ఉన్న పదవ తరగతి పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని సెల్ ఫోన్ లను ఎక్కడ కూడా అనుమతించ వద్దని తహశీల్దార్లు, కమిషనర్లు, ఎంపీ ఓ లు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.జి ఓ లు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఆర్డబ్ల్యూఎస్అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



సుడా చైర్మన్‌గా నియామకం చేసినందుకు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

## ఎడ్లబండ్ల గిరక పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### నారదగడ్డ చెన్నబసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు...




మక్తల్ మార్చ్ 21 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలం ముస్లాయిపల్లి గ్రామంలో నారదగడ్డ జాతర సందర్భంగా ఎడ్లబండ్ల గిరక పోటీలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. అంతకుముందు క్రిష్ణ నది అవతల కర్నాటకలో వెలిసిన నారదగడ్డ చెన్నబసవేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, నారదగడ్డ చెన్నబసవేశ్వర స్వామి క్షేత్రానికి పురాతన కాలం నుంచి ప్రశస్తి ఉందని, తెలంగాణ, కర్నాటక నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో వల్లభాపుర దత్తపీఠం, ఈ ప్రాంతాలను కలుపుతూ పర్యాటకంగా అభివృద్ధి చేసే ఆలోచన ఉందన్నారు. ఆ తర్వాత ఎడ్లబండ్ల గిరక పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డం పల్లి హన్మంతు, మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్, ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావలి తాయప్ప, పారేవుల విష్ణు వర్ధన్ రెడ్డి, గోవిందు, నరసింహులు, లక్ష్మణ్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## విస్తృతంగా వాహనాల తనిఖీ



అశ్వాపురం మార్చి 21 :(వాయిస్ టుడే) అశ్వాపురం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద గురువారం సాయంత్రం సీఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– కురుమ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం లు గురువారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కురుమ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డికి రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం వినతి పత్రం అందజేశారు.

## పాల్వంచ స్వర్గధామంను అభివృద్ధి చేసేలా కృషి చేయాలి

### – DCMS చైర్మన్ కొత్వాల



వాయిస్ టుడే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ: పాల్వంచ పట్టణంలోని KTPS కర్మాగారం ప్రక్కన వున్న స్వర్గధామం (వైకుంఠధామం) ను అభివృద్ధి చేసేలా మున్సిపల్ అధికారులు కృషి చేయాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల DCMS చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్వర్గధామంను అభివృద్ధి చేసేందుకు నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. గురువారం నూతన కమిటీ మున్సిపల్ కమీషనర్ స్వామి ని కలిసి పరిచయ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ స్మశాన వాటికలో మౌలిక సదుపాలయాలు కల్పించాలి అన్నారు. స్మశాన వాటిక అభివృద్ధికి 400 గజాల స్థలాన్ని ఉచితంగా దానం చేసిన కాపర్తి వెంకటాచారిని కొత్వాల అభినందించారు.

**స్వర్గధామం నూతన కార్యవర్గం:** అధ్యక్షులుగా కొత్వాల శ్రీనివాసరావు, సలహాదారులుగా రావూరి నాగేశ్వరరావు, అడుసుమిల్లి సాయిబాబు, కాపర్తి వెంకటాచారి, జాలే జానకిరెడ్డి, దొడ్డా రవికుమార్, సాదం రామకృష్ణ, ఎర్రంశెట్టి ముత్తయ్య, అధ్యక్షులుగా సాయిని కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా కోండం వెంకన్న, ఇంటూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా బత్తుల వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా పొందూరి నర్సింహారావు, శనగా రామచందరరావు, ఆఫీస్ సెక్రెటరీగా సూర్యదేవర శివప్రసాద్, ఆర్గనైసింగ్ కార్యదర్శులుగా సమ్మిడి జనార్ధనరెడ్డి, ఆడెపు రమాకాంత్, కాల్వ ప్రకాశరావు, కోశాధికారిగా ఆరె శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులుగా కొమరవల్లి రవీందర్, చావా జగన్మోహనరావు, మస్నా శ్రీనివాసరావు, కట్ల శ్రీనివాలు, దిగుట్ల వెంకటాచారి లను ఎన్నుకున్నారు.

# ఎండిన పంట పొలాలను పరిశీలించిన బండ శ్రీనివాస్



వాయిస్ టుడే – హుజురాబాద్: హుజురాబాద్ మండలం దమ్మక్క పేట గ్రామంలో వ్యవసాయ పంటలు నీళ్లు లేక ఎండిన కారణంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ స్థానిక రైతులతో మరియు బిఆర్ఎస్ నాయకులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఇలా పంట నష్టం జరిగిన ప్రతి ఒక్క రైతుకి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ పంట నష్టం కింద పదివేల రూపాయలు అందించారు ఇప్పుడున్న ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులకు 15000 చొప్పున ఇవ్వమని డిమాండ్ చేశారు మరి ఇప్పుడు వారి కంటికి ఇది కనబడడం లేదా అంటూ ప్రతిపక్షంలో ఉంటే ఒక మాట అధికారంలో ఉంటే ఒక మాట ఇలా మాటలు మార్చుకుంటూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహారం కింద డబ్బులు అందించి రైతులను ఆదుకోవాలన్నారు గత ప్రభుత్వంలో ఎన్నడూ ఈ విధమైన నీటి కరువు లేదని ఈ కొత్త ప్రభుత్వంలో ఇలాంటి కరువు రావడం ప్రభుత్వాన్ని నిర్లక్ష్యమని రైతులను పట్టించుకోకుండా ఇలా మొండి వైఖరి చూపించడం సరైనది కాదని నీళ్లు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని వారి బ్రతుకులు రోడ్డుపై పడుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఎవరు కూడా తొందరపడి రైతులు ఆత్మ హత్యలు చేసుకోవద్దు అన్నారు ఈ కార్యక్రమంలో కొండల్ రెడ్డి మాజీ సర్పంచులు బిఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణమ్మకు దేవరకద్ర బాలన్న ఘన సన్మానం

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : మహబూబ్ నగర్: దేశం కోసం మోదీ.. పాలమూరు కోసం అరుణమ్మ అనే నినాదాన్ని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ. గురువారం పార్టీ రాష్ట్ర నాయకులు బాలన్న ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గంలోని మహబూబ్ నగర్ మూసాపేట్, భూత్పూర్, కొత్తకోట, అడ్డాకుల మండలాలకు చెందిన సుమారు 100 మంది బీజేపీ కార్యకర్తలు మహబూబ్ నగర్ లో అరుణమ్మ ను కలిసి ఘనంగా సన్మానించారు. ఆరునూరైనా అరుణమ్మను గెలిపించు కుంటాం..ఈప్రాంతం అభివృద్ధిలో భాగస్వాములం అవుతామని స్పష్టం చేశారు.



### అరుణమ్మ కామెంట్స్

దేశం కోసం మోదీ పాలమూరు కోసం అరుణమ్మ అనే నినాదాన్ని కార్యకర్తలు అందరు ప్రజల్లోకి తీసుకెళ్లాలి పాలమూరు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తా ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి అనేక పోరాటాలు చేసి నావంతు కృషి చేశాను. ఆ నాడు జిల్లా కోసం, ప్రాజెక్టుల కోసం అనేక నిరాహార దీక్షలు, పోరాటాలు చేశాను ఈనాడు నిరాహార దీక్షలు అంటే కెసిఆర్, లా కాంగ్రెస్ నేతల్లగా దొంగ దీక్షలు కాదు, ఇదే కలెక్టరేట్ ముందు ఈ జిల్లా ప్రజల కోసం ఎన్నో పోరాటాలు చేశాను ఆనాడు మంత్రిగా ఉండి ఈ ప్రాంత అభివృద్ధి కోసం నేనేం చేసానో ఈ ప్రాంత ప్రజలందరికి తెలుసు కానీ ఇప్పుడు పాలమూరుకు ముఖ పరిచయం లేనోళ్లు, ఈ ప్రాంత ప్రజలతో అనుబంధం లేని వాళ్ళు ఓట్ల కోసం వస్తున్నారు.

ఈ ఎన్నికల్లో ప్రజలు అలోచించి ఓట్లేయాలి ఇక్కడ బిఆర్ఎస్ అభ్యర్థి ఎలాంటి వ్యక్తో మీకు తెలుసు.. ఇక కాంగ్రెస్ అభ్యర్థి తనను తాను పరిచయం చేసుకునేందుకు తంటాలు పడుతుండు. ఆ కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేను చేసిందే నేను..అరుణమ్మ లేకుంటే ఆ వ్యక్తికి రాజకీయ భవిష్యత్ లేదు .పాలమూరులో అభివృద్ధి జరగాలి అంటే.. ఈ ప్రాంతంపై అవగాహన, ఈ ప్రాంత ప్రజలతో విడదీయలేని బంధం ఉంది అలాంటోళ్ళు ఎవరున్నారో ప్రజలే ఆలోచించాలి. దేవరకద్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను, బాలన్న ఆధ్వర్యంలో మీకు ఎప్పుడు అందుబాటులో ఉంటాను సందర్భంగా మాట్లాడారు. దేవరకద్ర షబాలన్న ఈ సందర్భంగా మాట్లాడుతూ పాలమూరులో అరుణమ్మ గెలవాలి సెంట్రల్ మినిస్టర్ కావాలి. అరుణమ్మ కోసం కార్యకర్తలు అందరు అంకిత భావంతో పని చేయాలి అరుణమ్మను మనం ఎంపీగా గెలిపించి పంపుదాం.. మినిస్టర్ గా అరుణమ్మ తిరిగిచ్చి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తుంది. అరుణమ్మ నాయకత్వంపై నమ్మకం ఉంది.త్వరలో కొత్తకోట వేదికగా అరుణమ్మ ఆధ్వర్యంలో భారీగా చేరికలు ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గం మండలాల కాంగ్రెస్ విఆర్ఎస్ పార్టీని వీడి బిజెపిలో చేరిక అయ్యారు జేపీలో వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో పని చేయాలని ఈ సందర్భంగా తెలిపారు.

## కొత్తకొండ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు

భీమదేవరపల్లి వాయిస్ టుడే మార్చ్ 21: తెలంగాణలో ప్రసిద్ధి చెందిన హనుమకొండ జిల్లా భీమదేరుపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వణ అధికారి పి కిషన్ రావుతెలిపారు. గురువారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం రోజు నిర్వహించనున్న హుండీ లెక్కింపులో ఉత్సాహవంతులు పాల్గొనాలనికోరారు. ఉదయం 9 గంటలకు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు ఈ హుండీ కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆలయ ఈవో తెలిపారు.



## చొప్పదండి పోలీస్ స్టేషన్ తనిఖీ

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, ఐపీఎస్

కరీంనగర్ 21(వాయిస్ టుడే )కరీంనగర్ కమీషనరేట్ రూరల్ డివిజన్ లో గల చొప్పదండి పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు.పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు . త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. రానున్న లోక్ సభ ఎన్నికల సందర్బంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. పోలీస్ అధికారులంతా నిజాయితీగా నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు. రౌడీషీటర్లు , హిస్టరీ షీటర్లతో పాటుగా గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవల ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండోవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండ్ ఓవర్ చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిని సైతం గుర్తించి వారిని కూడా బైండ్ ఓవర్ చేయాలన్నారు. స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. అధికారులంతా సమిష్టిగా పనిచేసి ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమం లో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రకాష్ గౌడ్ , చొప్పదండి ఎస్సై ఉపేందర్ చారి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ బైక్ మెకానిక్ లకు అవగాహన

### బైక్ సైలెన్సర్స్ మార్చాకూడదని సూచనలు



కరీంనగర్ 21(వాయిస్ టుడే )కరీంనగర్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కొరకు చర్యలు చేపట్టారు. ఇటీవల యువత కరీంనగర్ రోడ్లపై బైక్ సైలెన్సర్స్ మార్చి ప్రయాణిస్తూ, శబ్ద కాలుశ్యాన్ని కలిగిస్తున్నారని, ఇతర వాహనదారులకు ఇబ్బందికరంగా వ్యవహారిస్తున్నారని తెలిసిందన్నారు. ఈ చర్యలను కట్టడి చేసేందుకుగాను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలో వన్, టూ, త్రీ టౌన్ పరిధిల్లో గల బైక్ మెకానిక్ లందరికీ ఆయా ఇన్స్పెక్టర్లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్ ల సైలెన్సర్లను మార్చవద్దని సూచించారు. శబ్ద కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్స్ ని విక్రయించే వారిపై సైతం చర్యలు తప్పవున్నారు. సూచనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. తమవద్దకు వచ్చే నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లను బిగించేలా చూడాలన్నారు. దొంగ బండ్లుగా అనుమానిస్తే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు తెలపలన్నారు. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ టౌన్ పరిధిలో గల ఇన్స్పెక్టర్లు సరిలాల్ (వన్ టౌన్), విజయ్ కుమార్(టూ టౌన్), రవి (త్రీ టౌన్)లు నిర్వహించారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



తొర్రూర్ మార్చి 21, వాయిస్ టుడే : అంగన్వాడి కేంద్రాల్లో అందించే పోస్టికహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తొర్రూర్ సెక్టార్ అంగన్వాడీ సూపర్వైజర్ శోభా అన్నారు. గురువారం తొర్రూరు ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న ఒకటవ సెంటర్లో పోషణ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీ బాలింతలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల్లో పాలు గుడ్లు పౌష్టికాహారం. బాలామృతం అందిస్తున్నామని తెలిపారు. బిడ్డ ఎదుగుదలకు తప్పనిసరిగా తల్లి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలు. పాలతో చేసే పదార్థాలు తదితర పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల HM రాజ సుకన్య. అంగన్వాడి టీచర్లు లలిత సాంబలక్ష్మి ఫిరోజా ప్రమీల వైద్య సిబ్బంది వెన్నెల ఆశ వర్కర్లు గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# మీ పిల్లలను గురుకులాల్లో చేర్పించండి, విశ్వ విజేతలుగా చూడండి

### – టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)

వాయిస్ టుడే - జమ్మికుంట: తెలంగాణ ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6,7,8,9 తరగతులలో దరఖాస్తులు చేసుకోండి.గత నెల 29న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ విద్యాలయంలో జనరల్ గురుకులాల్లో 6,7,8,9 వ తరగతి వరకు ఖాళీలుగా మిగిలిన ఉన్న సీట్ల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయగా అట్టి చేశారని తెలిపారు.

సాంఘిక సంక్షేమ గురుకులాల విద్యా సంస్థలు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సి ఓ ఇ) 2024-25 విద్యా సంవత్సరం కోసం 8 వ తరగతి పూర్తి చేసుకొని 9 వ తరగతి ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా గౌలిదొడ్డి సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సి ఓ ఇ) లలో విద్యార్థినిలకు 80 సీట్లు, విద్యార్థులకు 80 సీట్లు, కరీంనగర్ జిల్లా అలుగునూర్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ (సి ఓ ఇ) లలో విద్యార్థినీలకు 80 సీట్లు, విద్యార్థులకు 80 రెగ్యులర్ సీట్లు భర్తీ చేయనున్నారనీ, గిరిజన సంక్షేమ గురుకులాలో (ఎస్ ఓ ఇ) VIIIవ తరగతి లో



ఖమ్మం, పరిగి లో రెగ్యులర్ సీట్లు భర్తీ చేయనున్నారనీ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి జి పి ఏ)రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు.ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ జనరల్ గురుకులాల్లో విడుదలైనటువంటి నోటిఫికేషన్ లో అన్ లైన్ లో విద్యార్థినీ విద్యార్థులు దరఖాస్తు తీసుకుని కోరారు.

దరఖాస్తు చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఏప్రిల్ 21 శని వారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ పోటీ పరీక్షలను ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం పడకుండా కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తెలంగాణ ప్రభుత్వం ఒక్కొక్క విద్యార్థిపై సంవత్సరానికి ఒక లక్ష 20 వేల రూపాయలు ఖర్చు చేస్తూ నాణ్యమైన విద్యతోపాటు, మెరుగైన భోజనం, మెరుగైన వైద్యం, మౌలిక సదుపాయాల ఉంటాయని,నీట్, జే.ఈ.ఈ మరియు దేశ విదేశాల్లో చదివే విధంగా పోటీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థిని/ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలుపుతూ నిరుపేదలకు తెలంగాణ గురుకులాలు వరమని ఇట్టి గొప్ప అవకాశాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ పిల్లలకు బంగారం భవిష్యత్ కోసం బాటలు వేయాలని కోరారు.



## ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

వాయిస్ టుడే - జమ్మికుంట: జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగాయి. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి హాజరై ఆంగ్ల పరీక్షను పూర్తి చేసుకున్నారు. విద్యార్థులు పరీక్ష రాసే సమయాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ప్రశాంతంగా పరీక్ష జరిగిందని విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

### పెద్ద ఎత్తున హాజరైన భక్తులు, మహా అన్నదానం ఏర్పాటు



సైదాపూర్ (వాయిస్ టుడే ):మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామి వారిగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్ పూర్ గ్రామంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి కల్యాణంను ఆలయ అర్చకులు చక్రపాణీ వెంకటాచార్యులు, చక్రపాణి లక్ష్మి నారహరి చార్యలు, చక్రపాణీ శ్రీనివాసాచార్యులు, రవీంద్రాచార్యులు బుధవారం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమలను పూలమాలలతో అందంగా అలంకిరించి కల్యాణానికి ముస్తాబు చేశారు.ఎక్లాస్ పూర్ గ్రామ ప్రజలతోపాటు చూట్టు పక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హజరై కల్యాణాన్ని తిలకించారు. ఆలయ ధర్మకర్తలు మురళీమనోహార్ రావు, ప్రముఖ న్యాయవాధి వేముగంటి జగదీశ్ చందర్ రావు, సహకార సంఘాల జిల్లా ఆధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, తా జామాజీ సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, వెన్నంపల్లి సోసైటి వైస్ చైర్మన్ గుండేటి శ్రీనివాస్, కొత్త వెంకటనారయణరెడ్డి, కొత్త నాగిరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, వర్షాలు సంవృద్ది కురిసి పంటలు బాగ పండాలని స్వామి వారిని వేడుకున్నారు. ఈ సంధ్భరంగా వారు మాట్లాడుతూ వచ్చె సంవత్సరం ఆలయ శత వసంత్సోవాల సందర్భంగా బ్రహ్మోత్సవాలను అందరి సహాకారంతో ఘనంగా నిర్వహిస్తామని చెప్పారు.ఈనెల 25న స్వామి వారు రథోత్సవంపై ఊరేగుతారని చెప్పారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహాకరిస్తున్న భక్తులకు వారు ధాన్యావాదాలు తెలిపారు. ఆనంతరం భక్తులకు పెద్దఎత్తున మహా అన్నదానంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శులు హైమా, పోరెడ్డి నరెందర్ రెడ్డి,గ్రామపంచాయితీ కారోబార్ నర్సింగోజు భక్తులు గంగిళ్ళ రాంరెడ్డి,గుండేటి వెంకటేశం,రాములు, గాజుల రమేష్, దుర్గం శివ కృష్ణ, కార్తిక్ రెడ్డి,సత్యం,సత్యనారయణ,గుర్రం శ్రీనివాస్, ఆంజిరెడ్డి, వెముగంటి వెంకటేశ్వర్ రావు, మనోహార్,గంగిళ్ల మేఘన, రాంపెల్లి పద్మ తదితరులు



## సైదాపూర్‌లో ఘనంగా చందా సాహితి జన్మదిన వేడుకలు

### మండల కేంద్రంలో పెద్ద ఎత్తున అన్నదానం...

సైదాపూర్ (వాయిస్ టుడే ): కరీంనగర్ జిల్లా సైదాపూర్ సర్పంచ్ ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చందా శ్రీనివాస్ కూతురు చందా సాహితి జన్మదిన వేడుకలను సైదాపూర్ మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద చందా శ్రీనివాస్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.చిన్నారులకు స్వీట్లు,వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెన్నంపల్లి సింగిల్ విండో చైర్మన్ బిల్లా వెంకట్ రెడ్డి,వెన్కేపల్లి ఎంపిటిసి సభ్యుడు జంపాల సంతోష్ లు మాట్లాడుతూ చందా సాహితీ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేసే శక్తిని సాహితికి ఇవ్వాలని కోరారు.సోషల్ మీడియాలో చందా సాహితికి పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కామినేని వీరేశం,దుద్దెనపల్లి మాజీ సర్పంచ్ తాటిపల్లి యుగంధర్ రెడ్డి,తాటిపెల్లి జితేందర్ రెడ్డి,నెల్లి పోచయ్య,మాజీవార్డు మెంబర్ పోశెట్టి అజయ్,పోశెట్టి నరేష్,గుల్ల శ్రీకాంత్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు




భీమదేవరపల్లి వాయిస్ టుడే మార్చ్ 21బీ తెలంగాణలో ప్రసిద్ధి చెందిన హనుమకొండ జిల్లా భీమదేరుపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కార్యనిర్వణ అధికారి పి కిషన్ రావుతెలిపారు. గురువారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం రోజు నిర్వహించనున్న హుండీ లెక్కింపులో ఉత్సాహవంతులు పాల్గొనాలనికోరారు. ఉదయం 9 గంటలకు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం ఉంటుందని, ఆసక్తి ఉన్నవారు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆలయ ఈవో తెలిపారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 22 మార్చి, 2024


## లౌక్యం తో మెదులుకో లోకంలో నీ విలువ పెంచుకో....

లక్ష్యంతో సాగితివో లక్షణంగా ఉంటవ్
లక్ష్యం లేకుంటివో గక్కన్నే ఉంటవ్
నిర్లక్ష్యం వీడితివో నింగెత్తుకెదుగుతవ్
నిర్లక్ష్యం చేస్తివో నిండా మునుగుతవ్
నీతిగా మెదిలితివో ఖ్యాతి పొందుతవు
నీతి తప్పితవో నిందెల పాలైతవ్
శ్రద్ధ పెట్టి సదివితివో బుద్ధి మంతుడైతవ్
శ్రద్ద పెట్టకుంటివో శుద్ధ మొద్దువైతవ్
న్యాయంగా మెదిలితివో నాయకునివైతవ్
న్యాయం తప్పితివో నవ్వుల పాలైతవ్
అవసరానికి అప్పులు చేస్తివో ఆలోచన పడ్తవ్
అనవసరపు అప్పులు చెస్తివో
అవమానాలు పడుతవ్
భాధ్యత తో మెదిలితివో భాగ్య వంతుడవైతవ్
భాధ్యత మరిచితివో బైరాగి వైతవ్
తాగుడు మానితివో తలెత్తుకుతిరుగుతవ్
తాగుడుకు బానిసైతివో బాధల పాలైతవ్
తప్పు చేయకుంటివో గొప్పగా ఉంటవ్
తప్పులు చేస్తివో తిప్పలు పడ్తావ్
క్రమశిక్షణతో మెదిలితివో చకచక పోతవ్
క్రమశిక్షణ తప్పితివో తికమక ఐతవ్
లౌక్యం తో మెదులుకో
లోకంలో నీ విలువ పెంచుకో....



అనపురం రమేశ్, ఎంఏ
ఇది నా స్వీయ రచన.
- సైదాపూర్ (వాయిస్ టుడే)

## విద్యార్థులకు షీ టీం మరియు ఆంటీ డ్రగ్స్‌పై అవగాహన





కరీంనగర్ 21(వాయిస్ టుడే )కరీంనగర్ తిమ్మాపూర్ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు షీ టీం, డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ప్రయోజనాల గురించి కరీంనగర్ ఉమెన్ పోలీస్ స్టేషన్ మరియు ఎల్ ఏం డి పోలీసులు సంయుక్తంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఏసిపి వెంకటరమణ హాజరయ్యారు. విద్యార్థినులు వేధింపులకు గురైనట్లయితే వెంటనే షీ టీం ను సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులందరికీ డ్రగ్స్ వాడడం వల్ల కలిగే చెడు పరిణామాలపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత, తిమ్మాపూర్ సిఐ స్వామి, ఎల్ ఎం డి ఎస్.ఐ. చేరాలు, వాగేశ్వరి కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో నాటు సారా పట్టివేత

### రవళి ఆబ్కారి సబ్ ఇన్స్పెక్టర్, తొర్రూర్



తొర్రూర్ మార్చి 21 వాయిస్ టుడే : తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్బిఐ బ్యాంక్ వెనక గల్లీలో తొర్రూర్ ఆబ్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి తమ సిబ్బందితో రైడింగ్ చేసే క్రమంలో పోలీస్ జీప్ సౌండ్ విని అజ్ఞాత వ్యక్తులు నలుగురు రెండు లీటర్ల థమ్సప్ బాటిల్లలో నాటు సారాను గల్లీలో వదిలి వెళ్ళినారు. అజ్ఞాత వ్యక్తులు కోసం గాలింపు చేసిన దొరకలేదు. వదిలిన నాటు సారా బాటిల్లను గురువారం మధ్యాహ్నం 12 గంటల పది నిమిషాలకు ఆప్కారి సబ్ ఇన్స్పెక్టర్ రవళి తమ సిబ్బందితో బాటిల్లను స్వాధీనం చేసుకొని పోలీసు వెహికల్ లో తీసుకెల్లి నారు.

## మృతుడు రెడ్డబోయిన బిక్షం కుటుంబానికి ఆర్థిక సహాయం



తొర్రూర్ మార్చి 21 వాయిస్ టుడే : మండల పరిధిలోని వెలికట్టే గ్రామానికి చెందిన రెడ్డబోయిన బిక్షం ఇటీవల మరణించగా ఆ విషయం తెలుసుకున్న చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య గురువారం మృతుడు రెడ్డబోయిన బిక్షం నివాసానికి వెళ్లి తన వంతు సహాయంగా ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



నర్సంపేట (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నెక్కొండ మండల మున్నూరు కాపు సంగంనెక్కొండ మండల కేంద్రంలో మున్నూరు కాపు ల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి నెక్కొండ మండల సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కుల పెద్దలు మాట్లాడుతూ మున్నూరు కాపు ల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాసు రవి మండల ఉపాధ్యక్షులు బండి శివకుమార్ ప్రధాన కార్యదర్శిలు పడాల రవికుమార్ ఎడ్ల సురేందర్ సహాయ కార్యదర్శి మద్దికుంట్ల నాగేష్ పట్టణ అధ్యక్షులు బైరు కుమారస్వామి సలహాదారులు అశోక్ కుమార్ గై లక్ష్మణ్ ఎడ్ల కిష్టయ్య జల్లి బుచ్చయ్య ఈదుల యాకయ్య పడల సురేందర్ యసం హరికృష్ణ సత్యనారాయణ బైరూ రాజాలు మేండే రవి కుమారస్వామి ఎడ్ల సందీప్ నీలం రవి చీకటి సుమన్ కొల నరేష్ మల్లయ్య దానం రాజు రవులపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించి మద్యం అమ్మకాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: ఎస్సై జన్ను ఆరోగ్యం



సైదాపూర్ (వాయిస్ టుడే): సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం పెట్రోలింగ్ కై తమ సిబ్బందితో వెళ్తుండగా సైదాపూర్ గ్రామ శివారులో అనుమానాస్పదంగా ఒక వ్యక్తి వెహికల్ పై వెళ్తుండగా అతనిని ఆపి తనిఖీ చేయగా అతని వద్ద 10.980 లీడర్ల మద్యం బాటిల్ సుమారు 9,900 రూపాయల మద్యం దొరకగా అతని పేరు ఆరతీయగ మామిడి రాజయ్య తండ్రి మల్లయ్య వయస్సు 48 సంవత్సరాలు కులం తెనుగు అను బొమ్మనపల్లి గ్రామ వాసిగా తెలిపాడు. ఎస్సై మాట్లాడుతూ. అతనిని మద్యం సీసాలను సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ఏ గ్రామాలలో అయినా మద్యం అమ్మకాలు చేసిన డీజే లు నడిపిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న సామాజిక తనిఖీ



తొర్రూరు మార్చి 21 వాయిస్ టుడే : మండలంలోని 29 గ్రామపంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2022 23 సంవత్సరంలో జరిగినటువంటి అభివృద్ధి పనులపై సాట్ వారి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా తొరూరు మండలం అమ్మాపురం గ్రామంలో జరిగినటువంటి ఉపాధి హామీ పనుల లో భాగంగా కూలీలకు గాను 919216 రూపాయలు, మెటీరియల్ ఖర్చులకు గాను 3,20,573 రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని వీటికి సంబంధించిన కొలతల పుస్తకాలు మరియు క్లస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అమ్మాపురం బిఆర్పి వేల్పుల యాకయ్య అన్నారు. అమ్మాపురం గ్రామంలోని శ్రీరాములకుంటలో జరిగిన రేగడి పూడిక తీత పనులకు సంబంధించిన కొలతలను పంచాయతీ కార్యదర్శి శ్రావణి సమక్షంలో బిఆర్పి యాకయ్య పని ప్రదేశాన్ని భౌతికంగా పరిశీలించిన అనంతరం కొలతలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఎస్ ఏ కుర్ర సాత్విక్, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతన్నను ముంచిందే బి.ఆర్.ఎస్ - బిజెపి

## రైతాంగం అభివృద్ధి పై చర్చకు సిద్ధమా?

### తెలంగాణ స్టేట్ కో ఆఫరెటీవ్ ఆయిల్ సీడ్స్ & గ్రోవర్స్ ఫెడరేషన్ కార్పోరేషన్ ఛైర్మన్ జంగా రాఘవ రెడ్డి



హనుమకొండ 21 మార్చి (వాయిస్ టుడే ప్రతినిధి)కాజీపేట లో గురువారం జంగా రాఘవ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంట నష్టం పై అంచనా వేయాలని అధికారులను ఆదేశించారని, బి.ఆర్.ఎస్.-బిజెపి ప్రభుత్వాలు పదేళ్లపాటు అస్తవ్యస్త విధానాల తో రైతాంగం నడ్డి విరిచారాని జంగా మండిపడ్డారు. గతంలో పదేళ్లుగా ఏనాడు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వకుండా ఇవాళ కల్వకుంట్ల తారక రామారావు, హరీష్ రావు, దయాకర్ రావు ఇవాళ రాష్ట్రంలో తిరుగుతూ రైతు ల పై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు.

14 వందల మంది బిడ్డలు త్యాగం చేస్తే వచ్చిన తెలంగాణ లో పదేళ్లు కన్ను మిన్ను కనకుండా ప్రజల ను దోసుకొని ఆస్తుల సంపాదించుకొని కులికిన బి.ఆర్.ఎస్ నేతలు ఇవాళ పార్లమెంట్ ఎన్నికల కోసం డ్రామాలు మొదలు పెట్టారని జంగా మండిపడ్డారు. గతంలో తాను డిసిసిబి చైర్మెన్ గా జిల్లాలో రైతాంగం కు ఇన్ ఫుట్ సబ్సిడీ, డ్రిఫ్,ఇరిగేషన్ కు,క్రాప్ లోన్లు ఇతర రుణాల సహాయం అందించి ఆదుకున్న విషయం జిల్లా ప్రజలకు తెలుసన్నారు.

దయాకరరావు నీకు ఓటర్లు ఎలక్షన్ లో ఓడించి బుద్ధి చెప్పిన సిగ్గు లేకుండా రైతులకు అన్యాయం జరుగుతుందని పెడబొబ్బలు పెడుతున్నావు. రైతు అభివృద్ధి పై కాంగ్రెస్ ప్రభుత్వాల చిత్తశుద్ధి పై చర్చకు సిద్ధమా, పాలకుర్తి నడిగడ్డ కు వస్తావా, పర్వతగిరి కి రమ్మంటావా, లేకపోతే హన్మకొండ కాళోజీ సెంటర్ కు బహిరంగ చర్చ కు నువ్వు వస్తావా మీ పార్టీ వస్తుందా అని జంగా సవాల్ విసిరారు. ఇక బిజెపి మతం పేరు చెప్పి ఓట్ల ను పొందాలని అనుకుంటున్నదని కానీ తెలంగాణా సమాజంలో కమ్యూనిస్టు భావజాలం ఎక్కువ అని అందుకని బీజేపీ ఇక్కడ నూకలు చెల్లవన్నారు. తెలంగాణ లో మతతత్వ రాజకీయాలకు చోటు లేదు. రాష్ట్రంలో 15 ఎంపీలు గెలుస్తాం. కేంద్రంలో రాహుల్ గాంధీ నే ప్రధాని. ఫోన్ ట్యాపింగ్ లో దయాకరరావు తప్పకుండా జైలుకు పోతాడాని, గతం లో దయాకరరావు దొంగ బుద్ధి తో తన తో పాటు తన అనుచరుల ఫోన్ లను చట్టవ్యతిరేకమైన పద్దతులలో ట్యాపింగ్ చేసి ఎన్నికల్లో లబ్ధి పొందినడాని జంగా రాఘవ రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### - నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్



మునగాల మార్చి 21(వాయిస్ టుడే) మునగాల మండల కేంద్రం లో నాయి బ్రాహ్మణ జిల్లా నాయకులు బెజవాడ గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బీసీ కులాల్లో సంఘాల కి మరియు ఓసి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం శుభసూచికం, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కులవృత్తి పై జీవిస్తున్న నాయి బ్రాహ్మణుల కి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా, రాజకీయంగా, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. బడ్జెట్లో నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు భారీని నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డికి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి కి మరియు మంత్రి మండలికి ఆయన విజ్ఞప్తి చేశారు.

## బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు



మునగాల మార్చి 21 (వాయిస్ టుడే) మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్లమెంటును నిర్వహిస్తున్నట్లు క్రికెట్ టోర్నమెంట్ కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ను లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం చైర్మన్ సారిక చిన్న రామయ్య ప్రారంభిస్తారని అన్నారు. మొదటి బహుమతి 10000 రూపాయలు దాత వై.మహేష్ (శ్రీ లక్ష్మీనరసింహ ఇంజనీరింగ్ వర్క్స్ ప్రోపరేటర్), రెండవ బహుమతి 7000 రూపాయలు నూకల మధుసూదన్ రెడ్డి , మూడవ బహుమతి 5000 రూపాయలు సోమపొంగు ఉపేంద్ర బాబు (ఎస్సై పంజాగుట్ట హైదరాబాద్), నాలుగో బహుమతి 3000 రూపాయలు (అడిదెల భూపాల్ రెడ్డి), బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్ షీల్డ్ దాత మేకల రామారావు, ఈ క్రీడా పోటీలకు సంప్రదించాల్సిన నెంబర్లు 9542567959, 9959909927, 9948295126 నెంబర్లను సంప్రదించాలని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ టోర్నమెంటును నిర్వహించడానికి సహకరించిన దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# డబ్బు కోసం పనిచేసే నాయకున్ని కాదు ప్రజల కోసం బ్రతికే మనిషిని

## పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



రామకృష్ణాపూర్ మార్చి 21 వాయిస్ టుడే: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నూరు నియోజకవర్గం, రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ లోని పార్టీ కార్యాలయంలో గురువారం క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ,చెన్నూరు మాజీ శాసనసభ్యులు, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనుసరించాల్సిన విధానాలను నాయకులకు వివరించారు. పార్లమెంటరీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ కెసిఆర్ పాలనలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుపారని, ఒక నాయకుడు పట్టుదల ఉంటే జటిలమైన సమస్యలకు పరిష్కారం చూపుతారని అనడానికి నిదర్శనం కేసీఆర్ అని, తెలంగాణ రాకముందు కరెంటు లేదు నీళ్లు లేవు ఆకలి చావులు వలసలు ఉండేవి 60 సంవత్సరాలు పాలించిన పాలకులు ఉచిత కరెంట్, సాగునీరు ఎందుకు ఇవ్వలేదని అది కెసిఆర్ కు ఎందుకు సాధ్యమైందో ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. అలాగే కెసిఆర్ పాలనలో ఐటీ రంగంలో పరిశ్రమలు 400 కోట్లు పెట్టుబడులు కేటీఆర్ తెచ్చారని 18 లక్షల మంది ఐటీ రంగంలో కేటీఆర్ హయాంలో ఇవ్వడం జరిగిందని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక తామే ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటుంది అని సింగరేణిలో 18 వేల మంది డిపెండెంట్ ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ కాదా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పథకాల అమలు చేతకాక గత ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తుందని తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం పై విష ప్రచారం చేస్తుందని, గోదావరి నీళ్లను ఒడిసిపట్టి రైతులకు అందించిన చరిత్ర కేసీఆర్ ది ప్రజలు కాంగ్రెస్ అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోయి గోస పడుతున్నారని, చాలామంది నాయకులు దురాశతో పార్టీలు మారుస్తున్నారు, కానీ లక్ష మంది కార్యకర్తలతో పార్టీ బలంగా ఉంది. గెలుపు ఓటములు సహజం కార్యకర్తలు నిరాశ పడవలసిన అవసరం లేదు అని అన్నారు. ఎన్నికల ముందు వచ్చిన వలస పక్షులు వివేక్, వినోద్ వంశీ, దేశంలోనే అత్యధిక ధనికుల్లో తొమ్మిదవ స్థానంలో వీళ్ళ కుటుంబం ఉంటుందని కుటుంబ పాలన గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరం వివేక్ ది కుటుంబ పాలన కాదా, నేను ఈ మట్టిలో పుట్టిన బిడ్డను నా కుటుంబం మొత్తం సింగరేణి కార్మిక కుటుంబం ప్రజల నుండి వచ్చిన నాయకుడిని కార్పొరేట్ కంపెనీ లు నాకు లేవని బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్, పట్టణ ఇంచార్జ్ గండ్ల సమ్మయ్య కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ కాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో రక్తదానం







రామకృష్ణాపూర్ మార్చి 21 వాయిస్ టుడే : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దె రాగడి కి చెందిన ఆకనపల్లి సురేష్ స్వామి తన వివాహాది దినోత్సవం సందర్భంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంకులో గురువారం ఏర్పాటుచేసిన శిబిరంలో పదిమంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ వి. మధుసూదన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి కె. సత్యపాల్ రెడ్డి, పాల్గొని రక్త దాతలకు ప్రశంసా పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ జన్మ దిన,వివాహ మహోత్సవాల కార్యక్రమాల సందర్భంగా స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ వేణుగోపాల్, శ్రీధర్, శరత్, రమేష్ ,బ్లడ్ మోటివేటర్ ప్రేమ్ కుమార్ సింగ్, రక్తనిది సిబ్బంది మాధవి, సూపర్వైజర్ రేఖ, తదితరులు పాల్గొన్నారు

## సంగంబండ రిజర్వాయర్ నుంచి నీటి విడుదల..

### కిందకు 0.15 టీఎంసీలు విడుదల చేసిన అధికారులు..



మక్తల్ మార్చి 21 వాయిస్ టుడే ప్రతినిధి: క్రిష్ణ నది పరివాహక ప్రాంతంలో పంటలు వేసుకుని, సరైన సాగునీరు అందక ఇబ్బందులు పడుతున్న రైతులకు శుభవార్త అందించారు. వేసవి లో కీలక సమయంలో పంటలకు నీరందక ఎండిపోతున్నాయన్న రైతుల ఆవేదన మేరకు... సంగంబండ రిజర్వాయర్ నుంచి 0.15 టీఎంసీల నీటిని బుధవారం రాత్రి కిందకు విడుదల చేశామని ఏఈ హమీద్ తెలిపారు. ఈ సందర్భంగా మఖ్తల్, మాగనూరు పరిధిలో వాగు తోపాటు, నది పరివాహక ప్రాంతంలో రైతులకు నీటి విడుదల సంతోషం కలిగించనుంది. నీటి విడుదలతో తమ పంటలను కనీసం ఎండిపోకుండా కాపాడుకోవచ్చని తెలిపారు. మరో 15-20 రోజుల్లో పంట చేతికందనుందని, ఈ సమయంలో నీటిని విడుదల చేయడంతో రైతులు తమ పంటలకు ఢోకా ఉండదని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నీటి విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నేతలకు ధన్యవాదాలు తెలిపారు.



## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించి, కనీస వేతనం 26,000 చెల్లించాలి

### దూలం శ్రీనివాస్, సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు

రామకృష్ణాపూర్ మార్చి 21 వాయిస్ టుడే: మున్సిపాలిటీలలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల శ్రమను పాలకులు గుర్తించి వారికి కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని దూలం శ్రీనివాస్ సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.క్యాతనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమావేశం గురువారం రోజున మహేందర్ అధ్యక్షతన నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దూలంశ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదు.కోవిడ్ సమయంలో కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేసి ప్రభుత్వం,ప్రజల మన్ననలు పొందారు.కార్మికుల పొట్టలు నింపే ప్రయత్నం మాత్రం చేయ్యలేదు.కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన కార్మికుల శ్రమను గుర్తించి,వారి పనిని గౌరవించి 26,000 కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి అన్నారు. నూతన కమిటీ ద్వారా క్యాతనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల నూతన కమిటీ అధ్యక్షులుగా ఎమ్.మహేందర్, కార్యదర్శి వెమూర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు,జి.రాజశేఖర్ సహాయ కార్యదర్శి, ఎమ్.నారాయణ కోశాధికారి దేవావరం ప్రచార కార్యదర్శి కాసర్ల తిరుపతి లను ఎన్నుకున్నారు.

# ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు ఎస్.ఓ.ఎఫ్. అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్లో బంగారు పతకాలు



కరీంనగర్ 21(వాయిస్ టుడే )విద్యార్థులకు నేటి పోటీ ప్రపంచంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నటువంటి సైన్స్ పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని విషయాలను విద్యార్థులకు సమగ్రంగా తెలియజేయాలని తద్వారా సైన్స్ పట్ల అవగాహన పెరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ విభాగంలో పలు విషయాలను నేర్చుకొని పనులను మరియు చదువును సులభంగా నేర్చుకునే విధానాన్ని అలవర్చుకోవాలని తెలుపుతూ ప్రతి ఒక్కరికి సైన్స్ పట్ల కనీస అవగహన ఉండాలని ఎందుకంటే నేటి తరంలో పోటీ పరీక్షలలో సైన్స్ ఆధారిత అంశాలకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని కావున ప్రతి ఒక్కరు అంశాల పట్ల శ్రద్ధ వహించి సాధన చేయాలని కోరారు. విద్యార్థులకు పాఠశాల ప్రణాళికలో భాగంగా ప్రతి వారానికి ఒకసారి సైన్స్ అంశాల పట్ల అవగాహన కల్పించడానికై మరియు పట్టు సాధించడానికై పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ దశల్లో పోటీ పరీక్షల సంస్థల నిర్వహించే పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో హర్యానాకు చెందిన ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన ఎసఎఫ్ నిర్వహించినటువంటి అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు కె.హావిష్ తేజ, ఎ.విహాన్ కృష్ణ, మెహర్, 3వ తరగతి, జి. జోయల్ డేవిస్, 4వ తరగతి, డి.చంద్రహాస్, కె.రిత్విక్ రెడ్డి, జి.ప్రహాస్ మోహన్, 5 వ తరగతి, శివ స్మరన్, బి. సాయి హార్షిత్, 6 వ తరగతి మరియు తదితర విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థులకు పుష్పగుచ్చాలను అందజేసి భవిష్యత్తులోను మరిన్ని ఉన్నత విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీని వీడేది లేదు

### బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నియోజకవర్గ అధ్యక్షులు కత్తి నాగబాబు



మునగాల మార్చి 21(వాయిస్ టుడే) గత రెండు రోజుల క్రితం బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలో కత్తి నాగబాబు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా నేపథ్యంలో మునగాల మండలంలోని బీఎస్పీ కార్యకర్తలు, నాయకులు అయోమయానికి గురి కావలసిన అవసరం లేదని అన్నారు. ప్రవీణ్ కుమార్ వెంట ఏ పార్టీలో చేరనని ఆయన అన్నారు. దొరల జెండాలు మోసే దుస్థితి కరుడుగట్టిన బహుజన కారులకు ఉండదని ఎట్టి పరిస్థితుల్లో కూడా బహుజన సమాజ్ పార్టీని వీడి ఏ ఇతర పార్టీల్లో చేరేది లేదన్నారు. మహనీయులు ఫూలే, అంబేడ్కర్ కాన్షిరామ్ చూపిన మార్గంలో నడుస్తామన్నారు. కావున బహుజన సమాజ్ పార్టీ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, కార్యకర్తలు రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు.

## రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ ఛైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మానాల ప్రజాప్రతినిధులు



రుద్రంగి, మార్చి21, వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ గా నియమితులైన నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డిని మానాల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బోకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జులా దిలీప్, విడిసి అధ్యక్షులు కొమ్ముల రవీందర్ రెడ్డి, జక్కు మోహన్, దాసరి అశోక్,జక్కు వంశీ, జక్కు లింగారెడ్డి,జక్కుల శ్రీనివాస్, దర్శనపు జెలందర్, జక్కుల లక్ష్మీనర్సయ్య,కొండ రాజేందర్, క్యాతం పెద్ద గంగారాం, తూమ్ రమేష్,చందా రాజం లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి సుజాత వివాహ వార్షికోత్సవ వేడుకలు



కరీంనగర్ 21(వాయిస్ టుడే )స్థానిక టీఎన్జీవోల సంఘ భవనంలో కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి సుజాత దంపతుల యొక్క వివాహ వార్షికోత్సవ వేడుకలను ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో బ్రాహ్మణుల వేద ఆశీర్వచనాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం నాయకులు డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు, దారం శ్రీనివాస్ రెడ్డి వారి సతీమణి సుజాత కి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, అసోసియేట్ అధ్యక్షులు రాజి శ్రీనివాస్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు సర్దార్ హరేమేందర్ సింగ్, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, మహిళా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ శారద, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది ఆకస్మిక మృతి

### సంతాపం తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు



కోదాడ: మార్చ్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి) కోదాడ బార్ అసోసియేషన్ కు చెందిన జూనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ (45) అనారోగ్యంతో తో గురువారం మృతి చెందాడు. ఆయన మృతి పట్ల కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దేవబత్తిన నాగార్జున రావు, సాధు శరత్ బాబు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వర రావు, సిలివెరు వెంకటేశ్వర్లు, ఎం వీ ఎస్ శాస్త్రి, యడ్లపల్లి వెంకటేశ్వర్లు, అక్కిరాజు యశ్వంత్, నాళం రాజన్న, మంత్రిప్రగడ రాజారాం, గట్ల నర్సింహా రావు, షేక్ అబ్దుల్ రహీమ్, పలువురు జూనియర్ న్యాయవాదులు తమ సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే ఖాజా మృతి చెందడం విచారకరమన్నారు. ఖాజా మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## నిజాయితీ చాటుకున్న కానిస్టేబుల్ దొరికిన సెల్ ఫోన్ యజమానికి అప్పగింత



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా, మార్చ్ 21: నవాబు పేట్ / రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న నవాబు పేట్ మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామస్థుడు వెంకట్ రాములు గురువారం తనకు రోడ్డుపై దొరికిన సెల్ ఫోన్‌ను దాని యజమానికి అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. ఫతేపూర్ గ్రామానికి చెందిన మాసుల్దార్ రాజ్ కుమార్ యన్మన్ గండ్ల గేటు దగ్గర సెల్ ఫోన్ పోగొట్టుకొనగా అటు వైపు నుండి వెళ్తున్న కానిస్టేబుల్ వెంకట్ రాములు కు అది లభించింది. ఆయన దానిని పోలీస్ స్టేషన్‌లో అప్పగించి దాని యజమాని గురించి వాకబు చేసి ఆయనకు ఎస్సై అభిషేక్ రెడ్డి ద్వారా ఆ సెల్ ఫోన్ ను అప్పగించారు ఇలాంటి నిజాయితీ ప్రతి ఒక్క ఆఫీసర్లు ఉండాలని తోటి వ్యక్తులు చర్చించుకుంటున్నారు.